
# Telugu Jyothi

**A Literary Magazine from**
**The Telugu Fine Arts Society**

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfasnj.org | May - June 2016 | http://www.telugujyothi.com


**తెలుగు కళా సమితి వేసవి వనభోజనాలు (TFAS Annual Picnic)**
**జాన్సన్ పార్క్, గ్రూవ్ 5, రివర్ రోడ్డు - పిస్కాటవే, న్యూ జెర్సీ 08854**
**ఆదివారం జూలై 31, 2016 - ఉదయం 11 గంటల లగాయతు**
**Johnson Park, Grove 5, River road – Piscataway, NJ 08854**
**Sunday July 31st, 2016 11 AM onwards**

WE COULDN'T BE MORE EXCITED ABOUT THIS MESSAGE

# Yes, WE ARE GROWING

# Yes, WE ARE HIRING

Even in this economy

To Find Out How You Can Bring Your Career to LIFE Contact me Today



**Thevan Theivakumar**, CLF®

Sr. PARTNER, New Jersey Sales Office

**(732) 744-3763**

ntheivakuma@ft.newyorklife.com

www.ThevanTheivakumar.com

WE STAND STRONG

JOIN OUR TEAM

NEW YORK LIFE

EOE M/F/D/V

The Company You Keep®

New York Life Insurance Company 399 Thornall Street, 7th Floor Edison, NJ 08837

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 33 సంచిక: 3

**మే – జూన్** 2016



**Board of Trustees**
**April 2014 – March 2016**

**President**
***Guru Alampalli***
23 Harold Ave
Edison, NJ08820
(732) 277-8870
president@tfas.net

**Vice-President**
***Madhu Anna***
1105 New Dover Road
Edison., NJ 08820
(201) 647-5447
vicepresident@tfas.net

**Secretary**
***Sreedevi Jagarlamudi***
13 Julie Coart
Somerset, NJ 08873
(732) 470-7055
secretary@tfas.net

**Treasurer**
***Ranga Madisetty***
5 Woodbury Ct
Edison., NJ 08820
(973) 207-0132
treasurer@tfas.net

**Annual Events**
***Indira Vangala***
(908) 692-9346
events@tfas.net

**Youth Services**
***Renu Tadepalli***
(848) 248-7285
youth@tfas.net

**Membership Services**
***Satya Nemana***
79 Oak Creek Rd,
East Windsor, NJ 08520
(732) 762-7104
membership@tfas.net

**IT Services:**
***Srinivas Bharthavarapu***
(347) 668-9861
info@tfas.net

**Community Affairs:**
***V. Vidya Sagar Ammu***
(732) 539-2848
community@tfas.net

**Advisors**
Dr. Ramakrishna Seethala
Anand Paluri
Ram Kolluri

**Past Editor**
Dr. Murty Bhavaraj

**Founder Editor:**
Late Dr. Kidambi Raghunath



**Editor: Diwakar Peri**, Phone (732) 329-3464
Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn. NJ 08852 or diwakar.peri@gmail.com

**Associate Editors: Radha Kasinadhuni** - Essays; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems; **Bhavaraju Bharati** – Youth & Community News; **Anantha Sudhaker Uppala** Production Support**;**
**Sreedevi Jagarlamudi** and **Renu Tadepalli** representing TFAS Board of Trustees.


## మా మాట

ఆర్ష ధర్మానికి ప్రతీక అయిన భరతదేశంలో జన్మించిన గొప్ప గురువు భర్తృహరి. పతంజలి మహర్షి మానవాళికి యోగ విద్యను ప్రసాదిస్తే, భర్తృహరి మనల్ని సన్మార్గంలో నడిపించే సుభాషిత రత్నావళిని ప్రసాదించాడు. ఈ సుభాషితాలను అనేకమంది తెలుగులోకి అనువదించారు. వారిలో ఏనుగు లక్ష్మణ కవి ఒకడు. ఈ సుభాషితాలను అర్ధవంతంగా తగిన కథతో సమ్మిళితం చేసి పాఠకులకు అందించే ప్రయత్నాన్ని ఈ సంచికనుంచే ప్రారంభించాం. ఇది మీకు నచ్చుతుందని భావిస్తున్నాం. మల్లాది వారి కృష్ణాతీరం కథలు విజ్ఞులయిన పాఠకులకు విదితమే. ఆ కోవలోకి చెందినవే "గోదావరి కథలు". బాపు-రమణలకు సన్నిహిత మిత్రుడు, వారి చలనచిత్రాల్లో పేరెన్నిగన్న గోదావరి నేపధ్యానికి మూలకారకుడు అయిన శ్రీ బి.వి.ఎస్. రామారావు గారు ఈ కథల రచయిత. ఈ సంచికలో ఆ కథల సంపుటి నుంచి "రాగిడబ్బు" అన్న కథ ప్రచురిస్తున్నాం. గోదావరిలో రాగి డబ్బు వేస్తే పుణ్యం వస్తుదన్న ఒక ఇల్లాలి సెంటిమెంటు, ఆమె మంగల్యాన్ని నిలబెట్టడమే ఈ కథ సారాంశం. ఈ కథల సంపుటి లో ఇటువంటి కథలు బోలెడు. అలాగే స్రవంతి గారి రచన "లక్ష డాలర్లు". ఇది మధ్యాప్యంలో వున్న యువతరం వారికి బాగా అర్ధం అవుతుంది. మనలో చాలామంది ఓ లక్ష డాలర్లు కూడబెట్టి ఇండియా వెళ్ళిపోవాలని కలలు గన్నవాళ్ళమే. అలాంటి వాడు ఈ కలని ఎల్లా నిజం చేసుకున్నాడన్నది అసలు కథ. విప్రో అధిపతి అజీం ప్రేమ్ జీ తన జీవితం నేర్పిన పాఠాలు గురించి వ్రాసిన వ్యాసం కూడా ఈ సంచికలో మీకు అందిస్తున్నాం. గత సంచికలో కథల గురించి వ్రాస్తూ ఒక మూడు ప్రసిద్ధి పొందిన వ్యక్తుల మొదటి రచనలను అందించాం. అలాగే ఈ సంచికలో చిన్న కథ, కథానిక/స్కెచ్ అన్న మకుటం తో కొన్ని కథానికల్ని మీకు అందించాం. దీనిపై మా వ్యాఖ్యల్ని 26 పేజీలో చూడగలరు. ఈ కథానికలు, స్కెచ్-ల్ని చదివి మీరు కూడా ప్రేరణ పొంది చిన్న కథలు, మీ అనుభవాలకు సంబంధించి స్కెచ్-లను వ్రాయగలిగితే మేం చాల సంతోషిస్తాం. మా ఈ ప్రయత్నాన్ని గురించిన మీ అభిప్రాయాల్ని తెలియజేస్తే చాల సంతోషిస్తాం. ఈ సంచికపై ముఖపత్రాన్ని చిరంజీవి వడ్డేపల్లి శ్రీ నాథ్ చిత్రించాడు. అలాగే మీ చిరంజీవుల ఆర్ట్ వర్క్ ను పంపిస్తే – తగిన వాటిని వచ్చే సంచికల్లో ప్రచురించగలం. తెలుగు జ్యోతి మీ అందరిదీ. మీ సహాయ సహకారాలే దీనికి శ్రీ రామ రక్ష. వచ్చే సంచికలో తెలుగు కవిత, కవుల పై ప్రత్యేక వ్యాసాల్ని ప్రచురించే ప్రయత్నం జరుగుతోంది.

శుభాకాంక్షలతో

భవదీయుడు దివాకర్ పేరి

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| అధ్యక్షులవారి సందేశం | 4 |
| ధ్యాన శిక్షణా సదస్సు - నివేదిక శ్రీదేవి జాగర్లమూడి | 6 |
| ఒక మంచి మాట "తెలుగు జ్యోతి" | 7 |
| రాగి డబ్బు బి.వి.ఎస్. రామారావు | 9 |
| అన్నమయ్య పద కవితా విశిష్టత "మధు బాబు" | 16 |
| లక్ష డాలర్లు స్రవంతి | 19 |
| జీవితం నేర్పిన పాఠాలు అజీమ్ ప్రేమ్ జీ | 23 |
| ఈ సంచికలో ప్రచురించిన కథల గురించి ... | 26 |
| పుస్తకాలు- పరధ్యాస "పురాణం సీత" | 28 |
| మతిమరుపు శ్రీమతి శ్యామలాదేవి దశిక | 29 |
| పుణుకుల బుట్టలో లచ్చితల్లి శ్రీ సత్యం శంకరమంచి | 31 |
| మా కాంతం కీ.శే. శ్రీ మునిమాణిక్యం నరసింహారావు | 33 |
| లెక్కల పరీక్ష శ్రీ ఫణి కుమార్ డొక్కా, అట్లాంటా | 37 |


కవర్ పేజీ: "చార్మినార్" - **చిరంజీవి శ్రీనాథ్ వడ్డేపల్లి**


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Dear TFAS Family members,

In our new term we conducted our first Meditation community event along with Heartfulness organization, Mr. Uday Kumar on June 12th, 2016. Thanks to everyone who attended and made the event a grand success. I would like to thank my EC team and special thanks to our community Committee volunteers Ramana Rachakonda, Surya Rani and Pavan Veleveti and past EC committee

We are planning our summer picnic on July 31st, 2016 at Johnson Park and I would like to invite all TFAS members to attend and enjoy the picnic with nice food, games and sports, gift raffles for every age. We are working on various new programs, TFAS website enhancements, Yearly Sponsorship and Donors packages to raise funds and provide variety and quality programs. Stay tune for new events and programs.

Guru Alampalli
President TFAS
president@tfas.net









Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**
Gastromed@aol.com

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810

## న్యూజెర్సీ లో ధ్యాన శిక్షణా సదస్సు – కార్యదర్శి నివేదిక

అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రం సోమర్ సెట్ నగరంలో తెలుగు కళా సమితి వారి మార్గదర్శక ధ్యాన సదస్సును, శిక్షణ కార్యక్రమాన్ని గత ఆదివారం జూన్ 12 వ తేదీన ప్రశాంతంగా నిర్వహించారు. హార్ట్ ఫుల్-నెస్ సంస్థ శిక్షకులు శ్రీ ఉదయకుమార్ గారి ఆధ్వర్యంలో ఈ కార్య క్రమాలను నిర్వహించారు. తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ గురు ఆలంపల్లి ఈ సదస్సుకు విచ్చేసిన సుమారు 70 మందిని సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీ గురు మాట్లాడుతూ ఈ మధ్యనే కొత్తగా బాధ్యతలను తీసుకొన్న తమ కార్యవర్గం ఇలాంటి వినూత్న కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా రామచంద్ర మిషన్, అంతర్జాతీయ అధ్యకుడు శ్రీ కమలేష్ దేశాయ్ భాయ్ పటేల్ గారి ప్రవచనాలను ఒక లఘుచిత్రం గా ప్రదర్శించారు. తరువాత శ్రీ ఉదయకుమార్ గారు స్వయం సహాయక విశ్రాంతి మరియు మార్గదర్శక ధ్యానపద్ధతులను వివరించారు. ధ్యాన, యోగల ద్వారా ఎటువం టి మానసిక ఒత్తిడినైనా సులభంగా తొలగించుకోవచ్చన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు అధిక ఒత్తిడికి గురవుతున్నారని, తద్వారా మానసిక ప్రశాంతత కోల్పో తున్నట్లు అభిప్రాయం వ్యక్తపరిచారు. మనలో అంతర్గతంగా ఉండే అలజడిని అధిగమిస్తూ, మనోనిగ్రహాన్ని పెంచుకునేందుకు, ఆరోగ్యకర మైన జీవనం కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ రాజయోగ చేయాలని సూచించారు. తరువాత అందరితోను ఒక గంటసేపు మార్గదర్శక ధ్యానంను సాధన చేయించారు. ఈధ్యాన శిక్షణ ముగిసిన పిమ్మట అందరూ తమ అనుభవాలను వివరిం





చారు. శ్రీ ఉదయకుమార్ గారు, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తెలుగు కళా సమితి కి కృతజ్ఞతలను తెలియచేస్తూ, సకల కళలకు అధిపతి అయిన పరమేశ్వరునికి ఎంతో ఇష్టమయిన ధ్యానం తో తమ మొదటి కార్యక్రమ్మన్ని ప్రారంభించిన నూతన తెలుగు కళా సమితి కార్యవర్గానికి ఆదిదేవుని దీవెనలు లభిస్తాయని ఆశీర్వదించారు. తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ గురు ఆలంపల్లి, ఉపాధ్యక్షులు శ్రీ మధు అన్నా, కార్యదర్శి శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి, కోశాధి కారి మాడిశెట్టి రంగ, సాంస్కృతిక కార్యదర్శి శ్రీమతి ఇందిర వంగల, యువజన కార్యదర్శి శ్రీమతి రేణు తాడేపల్లి, కమ్యూనిటి కార్యదర్శి శ్రీ అమ్ము వెంకట విద్యా సాగర్, మెంబర్ షిప్ కార్యదర్శి శ్రీ సత్య నేమాన, ఐటి కార్యదర్శి శ్రీ భర్తవరపు శ్రీనివాస్ సమిష్టిగా పనిచేసి ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేటందుకు కష్ట పడిన వాలంటీర్స్ రమణ రాచకొండ, సూర్య రాణి, పవన్ వలివేటి తదితర వారందరికీ కార్యదర్శి శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్య క్రమానికి ప్రాంగణం సమకూర్చిన తెలుగుపీపుల్ డాట్ కాం శ్రీ ప్రసాద్ కునిశెట్టి గారికి తెలుగు కళా సమితి కార్యవర్గం ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియ చేసారు. ఈ ధ్యాన సదస్సు కు రాలేకపోయినవారు, ఆసక్తి వుంటే, తెలుగు లో రూపొందించబడిన వీడియో https://www.youtube.com/watch?v=5JFdNxhOxlI ద్వారా మార్గదర్శక ధ్యానాన్ని సాధన చేయవచ్చని శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి సూచించారు. ఈ సదస్సు ముగిసిన తరువాత తెలుగు కళా సమితి వారు అందరకు అల్పాహార ఏర్పాట్లు చేసారు. ( నివేదిక సమర్పణ : శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి, ట్రస్టీ – సెక్రటరీ , తెలుగు కళా సమితి)

## ఒక మంచిమాట

### (భర్తృహరి సుభాషితత్రిశతి)

తే. బోద్ధలగువారు మత్సరపూర్ణమతులు
ప్రబల గర్వవిదూషితుల్ ప్రభువు లెన్న
ఇతర మనుజు లబోధోపహతులు గాన
భావమున జీర్ణమయ్యె సుభాషితంబు

"విజ్ఞులు అసుయాపరులు, ప్రభువులు గర్వాంధులు, ఇతరులు తెలుసుకోలేని అజ్ఞానులు కావడం చేత నా మంచిమాట నాలోనే అణిగిపోయింది" అన్నది సుభాషిత రత్నావళి కర్త అయిన భర్తృహరి మాట. అలా అని కూడా 'సుభాషిత త్రిశతి' పేరిట ఒకటి కాదు, రెండు కాదు,పోనీ ముచ్చటగా మూడు కూడా కాదు, మూడు వందల మంచిమాటలు చెప్పాడు.

నిజానికి మంచిమాటలు ఎప్పుడూ వృధాకావు. వీటి విలువ మనకి తెలుసు. మనం అక్షరాల ఆచరించినా, ఆచరించకపోయినా మన శతకకర్తల గోరుముద్దల వంటి నీతి పద్యాలు "చూరులోంచి జారిపడ్డ భారవి శ్లోకం" లాగ మన జ్ఞాపకాల మడతల మధ్య నుంచి జారిపడుతూనే ఉంటాయి.

భర్తృహరి ఎవరు? ఏ కాలం వాడు? అన్న విషయం మీద బోలెడు చర్చలు జరిగాయి. ఇతడు ఏనాటి వాడో నిర్ధారణగా తెలియకపోయిన ప్రాచీనుడు అన్నది మాత్రం సత్యం. ఈతడు వ్రాసిన' సుభాషిత త్రిశతి' లేదా 'సుభాషిత రత్నావళి'కి మూడు అనువాదాలు ఉన్నాయి. 16-17 శతాబ్దాల మధ్యవాడైన ఎలకూచి బాలసరస్వతి 'నరసభుపాలీయం' మొదటి అనువాదం. అటు తరువాత 18 వ శతాబ్దిలో 'నీతిశతకము' అనేపేరున కూచిమంచి తిమ్మన కవి, 'సుభాషిత రత్నావళి' అనేపేరున ఏనుగు లక్ష్మణకవి దీన్ని అనువదించారు. ఈ మూడిటిలో ఏనుగు లక్ష్మణ కవి "సుభాషిత రత్నావళి" మంచి ప్రాచుర్యాన్ని పొందిందని నేను చెప్పడం కాదు క్రింది పద్యం చదివిన తరువాత మీరు కూడా అంటారు.

తే.తివిరి యిసుమున తైలంబు తీయవచ్చు
తవిలి మృగతృష్ణలో నీరు త్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చు
చేరి మూర్ఖుల మనసు రంజింపరాదు

మనం ప్రయత్నించినా, ఇసుకలోంచి తైలం(నూనె) తియ్యడం, ఎండమావిలో నీళ్ళు తాగడం, కుందేటి కొమ్మును సంపాదించడం అనేవి అసాధ్యమైనవి. ఇసుకలో నూనె ఉండదు. ఎండమావిలో నీళ్ళుండవు. కుందేలుకి కొమ్ము ఉండదు. అయినా అతి ప్రయత్నంతో వీటిని కూడా సాధించవచ్చునేమో కాని, మూర్ఖుని మనసును సమాధానపరచడము, సంతోషపెట్టడము అన్నది మాత్రం అసాధ్యం. 'రంజింపరాదు' అంటే చెయ్యకూడదు అని కాదు. చెయ్యలేనిది అని అర్థం.

ఈ సత్యాన్ని నిరూపించే ఉదాహరణలు ఆనాడు, ఈనాడు కూడా ఎన్నో ఉన్నాయి. ఈనాటి ఉదాహరణ చెబితే తన గురించి అని తెలుసుకున్నవాడు ఏడుస్తాడు. అందుకని పాత కథనే చెప్పుకుందాం. మహాభారతం సభాపర్వంలో ధర్మరాజు రాజసూయ యాగం పూర్తిఅయ్యాక, భీష్ముని సలహా మేరకు శ్రీకృష్ణుని పూజించి, అర్ఘ్యాన్ని సమర్పించడం జరుగుతుంది. కృష్ణుని ఆజన్మ శత్రువుగా భావించే శిశుపాలుడికి ఇది కంటగింపు అయింది. అందుకని ధర్మరాజును నిరసించడం మొదలు పెట్టాడు.

"విచారదూరుడు భీష్ముడు ఎంతయు వెడగుదనంబునం బనిచె, వృద్ధుల బుద్ధులు సంచలింపవే" - ఆలోచనారహితుడైన భీష్ముడు వెర్రివాడై నీకు ఇలా చెప్పడంలో ఆశ్చర్యం ఏముంది? ముసలివాళ్ళ మతిస్థిరంగా ఉండదని అందరికీ తెలిసిందే కదా? వయోవృద్ధుడినో, మునిశ్రేష్ఠుడినో,గురువునో, భూపతినో పూజించమని చెబితే, ఈ కృష్ణుడిని ఎలా ఎంచుకున్నావు? ఇతడు – వసుదేవుడుండగా వృద్ధుడేలా అయ్యాడు? వ్యాసుడుండగా ఋత్విజుడెలా అయ్యాడు? ద్రోణకృపులుండగా ఆచార్యుడెలా అయ్యాడు? పోనీ రాజు అని పూజించావా అంటే యాదవులు రాజులు కారే. ఈ భీష్ముడి మాటలు విని బుద్ధిహీనుడవయ్యావు.

నువ్వేదో రాజలలో శ్రేష్ఠుడవని నీయాగం చూడడానికి వచ్చిన రాజులను ఇలా అవమానిస్తావా? నీవు తెలివితక్కువగా ఇస్తే మాత్రం, సిగ్గుమాలిన ఈ గోవిందుడు తగుదునమ్మా అని పుచ్చుకోవడం సరైన పనేనా? అని తన వాచాలత్వాన్ని మరోమె

ట్టు పైకెక్కించాడు ‘ ఈగౌరవాన్ని కృష్ణుడికి ఇవ్వడం పేడికి భార్యను కట్టబెట్టినట్టు, చెవిటికి కమ్మని పాటను వినిపించినట్టు, గుడ్డికి సుందరమైన రూపాన్ని చూపినట్టు ఉంది. ఇలాంటి పనిచేసి ఇందరు రాజులు, మునుల ముందు నవ్వులపాలయ్యావు.

అని వరసపెట్టి అటు కృష్ణుడిని, ఇటు ధర్మరాజుని దుయ్యబడతాడు. వెంటనే తన పుత్రులతో పరివారంతో లేచి సభనించి వెళ్ళిపోవడానికి సిద్ధం అవుతాడు. ధర్మరాజు నాలుగు మంచిమాటలు చెప్పి వెనక్కి తీసుకువచ్చే ప్రయత్నంతో శిశుపాలులుని వెనుక బడి వెళతాడు. అతడు శిశుపాలుడితో ఇలా అన్నాడు .

క. భూరిగుణోన్నతు లనఁ దగు
వారికి ధీరులకు ధరణివల్లభులకు వా
క్పారుష్యము చన్నె మహా
దారుణ మది విషము కంటె దహనము కంటెన్

(మహాభారతము. సభా. ద్వితీయాశ్వాసము.17)

గుణవంతులైన వారికి, ధీరులకి, రాజులకి కఠినంగా మాట్లాడడం తగనిది. పరుషవాక్యాలు పలకడం అన్నది విషం కంటె, నిప్పుకంటె భయంకరమైనది. ప్రమాదకరమైనది.

శ్రీకృష్ణుని గొప్పతనాన్ని, దైవగుణాన్ని ప్రశ్నిస్తున్నావు. ఇలాంటి విశేషమైన విషయాలు సామాన్యులకి ఎలా అర్థం అవుతాయి? మహనీయుడైన భీష్మునికి తెలుసుగాని. అని పలువిధాలుగా నచ్చజెప్ప చూస్తాడు. కాని అహంకారి, మూర్ఖుడు అయిన శిశుపాలుడు ధర్మరాజు మాటలని పెడచెవిని పెట్టి, అతిక్రమించి, సేనతో కయ్యానికి కాలుదువ్వుతాడు. ఈ కల్లోలాన్ని చూసి కంగారుపడుతున్న ధర్మరాజును చూసి, భీష్ముడు ‘శ్రీ కృష్ణుడు ఒక్కసారి కన్నెత్తి చూస్తే నాశనం అయిపోతారు. వీళ్ళ ఆర్భాటాన్ని చూసి నువ్వు కంగారుపడకు’ అంటాడు. అది విన్న శిశుపాలుడు భగ్గున మండిపడి, ఈ ముసలివాడు, వెర్రివాడు అయిన భీష్ముడు ఈ కృష్ణుణ్ణి పరమాత్ముడని పొగుడుతున్నాడు. ధర్మతత్త్వాలు పాండవులకి,తనకు మాత్రమే తెలుసునన్నట్లు, ఈ సభలో ఉన్న వారినందరినీ అవమానించిన గౌరవహీనుడు. అతని మాటలు విని, ధర్మరాజు కూడా గౌరవహీనుడయ్యాడు. జరుగుతున్న ఉదంతం చూసి శిశుపాలుని మీద కోపంతో పళ్ళు కొరుకుతున్న భీమసేనుని వారించి, భీష్ముడు ‘నువ్వు తొందరపడకు, వీడి చావు కృష్ణుడి చేతుల్లో మాత్రమే’ ఉందని, శిశుపాలుని జన్మ వృత్తాంతం చెబుతుండగా శిశుపాలుడు మితిమీరిన ఆగ్రహంతో మళ్ళీ గోవిందుడిని నానా దుర్భాషలాడతాడు.

చివరికి శ్రీకృష్ణుడు సభలోని వారందరూ వింటుండగా, మొదటినుండి ఇతగాడు చేసిన దుష్కార్యాలను గురించి చెప్పి, ‘నా మేనత్త, శిశుపాలుని తల్లి అయిన సాత్వతికి ఇచ్చిన మాట ప్రకారం ఈతని తప్పులను వెయ్యింటిని సహించాను. ఇక ఈతని మితిమీరిన దుష్ప్రవర్తనను సహించను’ అని తనను ఎడతెరపిలేకుండా నిందవాక్యాలను పలుకుతున్న శిశుపాలుని తలను తన సుదర్శన చక్రంతో తెగవేస్తాడు.

’చేరి మూర్ఖుని మనసు రంజింపరాదు’ అని పైన చెప్పిన భర్తృహరి మాటలో లాగానే, మూర్ఖుడైన శిశుపాలుని మీద భీష్ముని విషయవివరణ, ధర్మరాజు హితబోధ,అతని అనునయ వాక్యాలు ఏ రకమైన ప్రభావాన్ని చూపలేక పోయాయి.


AAA CHECKER



Airport taxi & Limo Service

CALL (732) 486-5161; (732) 689-0161

WWW.AAACHECKER.COM
aaachecker@gmail.com

Pickup / drop-off to EWR, JFK and LaGuardia

(Telugu speaking drivers available - 10 % discount for TFAS members)

## రాగిడబ్బు

**శ్రీ బి.వి.ఎస్ రామారావు (గోదావరి కథలు)**

ఆనాడుదయం ...

"ఏమండీ! లేవండీ! చూడండి-ఎంత పొద్దెక్కిందో."

"అబ్బా! ఉండవే! ఇంకా తెల్లారందే!"

"ఇంకా నయం."

"అబ్బా! చలి......"

"ఛీ! పాడు. పరగడుపునే ఈ బుద్ధులేమిటండీ, నా జుట్టు రేపేస్తున్నారు....అయ్యో, దుద్దులు గీరేస్తున్నాయి. రాను రాను మీకు కుర్రచేష్ట లేక్కువయిపోతున్నాయి."

"అబ్బా!! కాఫీ!"

"సరే కాఫీ పట్టుకొస్తాను. మీరు నాకో హామీ ఇవ్వాలి."

"ఏమని?"

"మన అమ్మాయికి మూడు ముళ్ళూ పడేదాకా మీరీ వ్యాపారానికి సెలవు పెట్టి, ఇంటిపట్టు నుంటానని."



"ఎందుకని?"

"ఎందుకేమిటండీ? బోల్డు పనులుంటాయి."

"ఏమిటో ఆ బోల్డు?"

"శుభలేఖలేయించాలీ..."

"అవేప్పుడో ప్రింటయి, ఎడ్రస్సులతో సహా వున్నాయి. సా యంకాలం నీకు చూపించి, నువ్వెప్పుడు 'సై' అంటే అప్పుడు పోస్టులో వేయమని మన గుమాస్తాకు పురమాయించాను."

"బేండు, సన్నాయివాళ్ళని మాట్లాడాలీ..."

"అడ్వాన్సులు కూడా యిచ్చేశాను."

"వంటవాళ్ళని కుదర్చాలి."

"కుదిర్చేశానుగా,"

"విడిదీ అదీ ఏర్పాటు చెయ్యాలి. ఈ విశాఖపట్టణంలో ఇళ్ళు కూడా దొరకవు."

"అదుగో! ఆ ఎదురుగా వున్న కొత్త మేడంతా వాడుకోమని నాకు తాళాలేప్పుడో ఇచ్చేశారు."

"పందిళ్ళూ, గట్రా వేయించాలి."

"సాయంత్రానికి వేయించమంటే వేయించేస్తాను. సరేనా!"

"అయ్యో రామ! అమావాస్య దాటనీయండి."

"మరైతే నన్నింట్లో కూర్చొని ఏం చెయ్య మంటావు?"

"మీకేం. మీరు మారాజులా ఫోన్లు మీద పన్లు జరిపించేస్తారు. నాకెక్కడ తెములుతుందీ. పసుపు కొట్టించాలి, అటుకులు దంపించాలి, సున్నిపిండి ఆడించాలి."

"నువ్వు 'వూ' అంటే రేపీపాటికి అవన్నీ యిక్కడుంటాయి. నువ్వు అనవసరంగా హైరానా పడకు."

"అలాంటే ఎలాగండీ. ఒక్కగానొక్క కూతురు. దాని పెళ్ళికీ మాత్రం కష్టపడకపోతే ఎలా?"

"సరే కష్టపడు."

"మీ కన్నీ వేళాకోళంగానే వుంటాయి. లగ్నం పట్టుమని సెల్లాళ్ళు కూడా లేదు. కుర్రాళ్ళిద్దరికీ ఉత్తరాలు రాసి కోడళ్ళిద్దర్నీ అమావాస్య వెళ్ళేక విదియనాడు పంపించమనండి."

"అమావాస్యదాకా ఎందుకు? దశమినాడే పంపించమని నిన్ననే ఫోన్లు చేశాను. సరేనా?"

"లగ్నం ముంచుకొస్తోంది. వియ్యాలవారికి లాంఛనాలు ముందుగా అందజేస్తే బావుంటుంది. వాళ్ళసలే మొహమాటస్తులు. పోనీ! మీరోసారి హైదరాబాదు వెళ్ళి వాళ్ళకి యిచ్చేసి రాకూడదూ."

"వెళ్ళాను."

"ఎప్పుడు?"

"ఇవ్వాళే."

"బడాయి."

"ఆ పేంటు జేబులో చూడు. రిజర్వు చేశానో, లేదో."

"వియ్యపురాలికి, ముగ్గురాడబడుచులకి లాంఛనాలు ఎం తిస్తే బావుంటుందంటారు?"

"అయిదువేలు."

"అదేం బావుంటుందండి. మన యిద్దరి కుర్రాళ్ళ పెళ్ళిళ్ళకి రెండువేల అయిదువందల చొప్పున నాకు ముట్టాయి. మనం కూడా అంతే ఇవ్వాలి. వాళ్ళు ఎంతో మంచివాళ్ళండి. ఆ మాటకొస్తే వాళ్ళకింకా ఎక్కువ ఇవ్వాలంటాను."

"సరే నీ ఇష్టం."

"అయినా ఇవ్వాళ ఆదివారం. మీకుబ్యాంకులో డబ్బెవరిస్తారు?"

"నిన్ననే డ్రాఫ్టు తీసుకున్నాను. చొక్కా జేబులో వుంది చూడు."

"ఇరవై వేలే!"

"వియ్యపురాలికి అయిదు, ముగ్గురాడబడుచులకీ మూడైదులు."

"ఏమండీ! మీది చాలా మంచి మనసండీ."

"... .... ..."

"ఛీ! వదలండి, పట్టపగలు మీ దగ్గరకి రావాలంటే భయంగా వుంది."

"మన అమ్మాయికి రాజాలాంటి సంబంధం దొరికింది."

"దానికేం లోటు. అందంలో నీ పోలిక, తెలివితేటల్లో నా పోలిక."

"అంటే నాకు తెలివి తేటలు లేవనేగా మీ అర్థం."

"అంటే నేనందంగా లేననేగా నీ అర్థం."

"నేనలా అన్నానా!"

"పోనీ నేనలా అన్నానా!"

"అబ్బ! వుండండి. ఇన్నేఇన్నేళ్ళొచ్చినా మీ చిలిపి చేష్టలు పోనిచ్చుకోలేదు. ఎదిగిన ఆడపిల్ల యింట్లో వుంది."

***

"ఏ ట్రయినుకి కెళ్తారు."

"గోదావరి ఎక్స్ ప్రెస్ సాయంత్రం అయిదు."

"అయిదుగంటలకి చవితి వచ్చేస్తుంది. మూడు గంటలకే బయలుదేరండి."

"అలాక్కానీ."

"అంత ముందుగా వెళ్లి ఏంచేస్తారండీ."

"అవును ఏం చెయ్యమంటావు?"

"మీ సామాన్లు సర్దుకోండి. ముందుగా 'నిర్ఘ్యం' పెడతాను."

"అయితే ఇంకా బోల్డు టైముంది. ఇలారా."

"వద్దులెండి. రైల్లోకి ఏం వండమంటారు."

"పూర్ణం బూర్లు, రసగుల్లా, పాయసం, సంతర్పణ కూర –



పప్పు ధప్పళం వగైరాలు, మామూలే."

"బడాయి. కాస్త మజ్జిగపులుసు, పాటోళీ వండిస్తాను, కేరేజీ మాత్రం మరచిపోకుండా తెండి."

**ఆనాడు సాయంత్రం ...**

"ఏవండీ! ఇవ్వాళ ట్రయిను చాలా రద్దీగా వుందండి."

"బెర్తు రిజర్వేషనుండగా ఎంత రద్దీగా వుంటే నాకేం."

"ఏవండీ! రైలు గోదావరి బ్రిడ్జి ఎక్కినప్పుడు, గోదాట్లో ఈ రెండు రాగిడబ్బులు పడేసి దండం పెట్టండి. మనకంతా శుభం జరుగుతుంది."

"ఎందుకూ? నాదగ్గర ఈ రూపాయి కాసు వుంది, ఇది పడేస్తా."

"ఇంకా నయం, డబ్బుంది కదా అని నోట్ల కట్టలు పడేస్తా ననలేదు. గోదావరి తల్లికి రాగిదబ్బే వెయ్యాలి."

"రెండు రాగి డబ్బులు ఎందుకిస్తున్నావు?"

"మీరు విసిరినప్పుడు ఒకటైనా గోదావరిలో పడుతుం దని."

"సరే! అలాగే! ఇంక నువ్వు ఇంటికెళ్లు."

"ఏవండీ! మీరా బెర్తు మార్పించుకుని మరో బెర్తు అడిగి పుచ్చుకోండి."

"దానికేం లోయర్ బెర్తు. బ్రహ్మాండంగా వుంటే."

"ఆ ఇద్దరు ఆడాళ్ళతోనూ మీరు ప్రయాణం చెయ్యడం నాకిష్టం లేదండీ. చూడండి, మిమ్మల్ని నవిలేటట్లు ఎలా చూస్తు న్నారో. పైగా మీ బెర్తు మీదే కూర్చున్నారు."

"వాళ్ళా ముసలాయనకి సెండాఫ్ ఇవ్వడానికొచ్చారు. నువ్వు ఇదై పోకు."

"అయితే మిగతా రెండు బెర్తులూ ఖాళీయేనా?"

"అవి అనకాపల్లి కోటా."

"అక్కడ ఆడాళ్ళు ఎక్కరని గారంటీ ఏమిటి?"

"అంటే నీ ఉద్దేశ్యం ఆ ఆడాళ్ళని పబ్లిగ్గా ఏదో చేస్తాననేగా."

"ఛ! ఏమిటామాటలు. వాళ్ళే మిమ్మల్నేదైనా చేస్తారని."

"అంటే నే నొట్టి వాజమ్మననేగా నీ ఉద్దేశ్యం."

"చూశారా! నేనలా అన్నానా!"

"సరే నువ్వింటికెళ్ళు. నేను పోయి కూర్చుంటాను."

"ఉండండి. ఆ పిల్లలిద్దర్నీ దిగనీండి."

"పోనీ నువ్వెళ్ళి వాళ్ళని దిగమను."

"ఏమండీ! ఆ ముసలాయన హైదరాబాదేనా, లేక మధ్య లో దిగిపోతాడా!"

"అనకాపల్లిలో ఎక్కబోయే ఆడాళ్ళ మానాన్ని సంరక్షిస్తూ


With Best Compliments from:

Cosmic
Stone & Tile Distributors

502 (formerly 475) Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

Wholesale distributors of:

Slabs & Tiles:
Granite, Marble, Onyx
Glass & Jade
Limestone, Travertine & Quartzite
Silestone

Tiles:
Polished Porcelain & Glazed Porcelain
Ceramic & Concrete
Limestone & Travertine
Engineered Stone

New Jersey's Sole Distributor for:
SILESTONE
Also available are beautiful mosaics, chair rails, bullnose and medallions!




**Bayshore Ophthalmology, LLC**



**SUREKHA COLLUR, MD FRCS**
*Board certified Ophthalmologist*
**Fellowship trained in Glaucoma**
NJ Top Docs
New Jersey's Total Healthcare Resource



**MEGGAN C. HEINZ , OD**
*Doctor of Optometry*
**Lic#27OA00597902**
**OM#27OM00040802**

**CATARACT ▪ GLAUCOMA ▪ EYELIDS ▪ PRK ▪ MULTIFOCAL LENS IMPLANTS**
**Femtosecond Laser Assisted Cataract Surgery**

**Visit Our Onsite Optical Shop**
**Evening Hours and Saturdays**
*YOU CAN MAKE APPINTMENTS VIA OUR WEBSITE*
www.bayshoreophthalmology.com

| We Offer CareCredit Low Monthly Payment Plans | *719 North Beers Street • Holmdel* **732 264 6464** | Like us on Facebook |
|---|---|---|

వాళ్ళని నా బారినుంచి తప్పించడానికి హైదరాబాదు దాక వస్తున్నాడు. సరేనా."

"పోండి. మీరు మరీనూ."

"ఆ రాగి డబ్బు మాట మర్చిపోకండెం. అది నాకు సెంటిమెంటు."

"ఎందుకు మరచిపోతానూ. నీ సెంటిమెంటు నా సెంటిమెంటు కాదా?""

"ఏవండీ, నన్ను చూస్తే ఒక్క క్షణం వూరుకోలేరు. మరీ మూడు రోజులు ఎలా వుండగలరండీ?"

"ఉండలేను. పెట్టె, బెడ్డింగు దించేసుకొని యింటికి పోదాం పద."

"అబ్బ మీకన్నీ వేళాకోళాలే."

".... .... ...."

"మీరు తింటే నిద్దరోతారు."

".... ... ..."

"రాగి డబ్బులు గోదాట్లో వేసేదాకా కేరీరు విప్పద్దు."

"అసలు కేరిరే విప్పను. సరేనా."

"అలాగయితే ఆకలేసి, నీరసం వచ్చి నిద్దరోతారు పోనీ ఆ ముసలాయన్ని జ్ఞాపకం చెయ్యమనండి."

"ఎవరు? ఆ మానసంరక్షకుణ్ణా?"

"నేనిందాకటినుంచి చూస్తున్నాను, ఆ ముసలాయనంటే మీకెందు కంత అక్కసు పాపం."

"సర్లే, నేను గుడ్లప్పగించి చూస్తూ కూర్చుంటాను. బ్రిడ్జి రాగానే ఈ రాగి డబ్బులు రెండూ పడేసి నీ పేరు మీద దండం పెడతాను సరేనా?"

"ఏదో ఒక బ్రిడ్జి రాగానే ఇవి పడేసి మొక్కుబడి తీర్చేసుకుంటారు. నాకు తెలుసు."

"రాజమండ్రి స్టేషను దాటాక గోదావరి బ్రిడ్జెక్కి రైలు మోత ఎక్కించినప్పుడు, నడి గోదాట్లో ఇవి పడేస్తాను. ఒట్టు."

"మీరెళ్ళుతున్నది శుభకార్యం మీద. ఈ విషయంలో అశ్రద్ధ చెయ్య వద్దు."

"సిగ్నలు ఇచ్చేశారు. వెళ్ళు."

"హమ్మయ్య. ఆ పిశాచాలు రెండూ దిగాయి. ఇంక మీరెళ్ళి కూర్చోండి."

"ఇదిగో...మంచినీళ్ళ చెంబు, గ్లాసు, కేరీరు - అన్నీ బుట్టలో వున్నాయి. జాగ్రత్త!"

"త్వరగా వచ్చేస్తారు కదూ!"

".... .... ...."

"ఇదిగో నేను దిగుతున్నా! గోదాట్లో రాగిడబ్బులు వేయడం మరచిపోవద్దు."

**ఆనాడు రాత్రి ...**

"హాలో! హాలో!"

"ఎవరు?"

"నేనే! నీ మొగుణ్ణి."

"ఇందాకనే కదండీ ట్రయినెక్కిందీ. అప్పుడే హైదరాబాదులో ఎలా వాలారు?"

"నేను రాజమండ్రి నుంచి మాట్లాడుతున్నాను."

"రాజమండ్రీయా!"

"అవును. నువ్వన్నట్లే జరిగింది. గోదాట్లో రాగిడబ్బు పడలేదు.

"మీరు రాజమండ్రి దాటకుండా గోదావరి ఎలావచ్చిందండీ. ఇందులో ఏదో తిరకాసు వుంది."

"అబ్బ! చెప్పేది వినవే."

"నాకర్థమయి పోయింది. మీరేదో ఇలాంటిది చేస్తారనినాకు మొదట్నుంచీ అనుమానంగానే వుంది."

"నేను నిడదవోల్లో దిగి వెనక్కి వచ్చేశానే."

"ఎందుకుట పాపం?"

"రైలు లేటయింది. నాకు నిద్ర ముంచుకు వచ్చింది. బ్రిడ్జి మోతకు లేచి డబ్బు విసిరేద్దామంటే, ఆ ముసలి పీనుగకిటికీ తలుపు లేసేసి మీకులు కొట్టేశాడు. ఎంతకీ ఊళ్లేదు."

"డబాయించకండి, ముందర చెప్పండి, అనకాపల్లిలో ఎంతమంది ఎక్కారు?"

"ఇద్దరే."

"ఎన్నేళ్ళు ఉంటాయి?"

"పద్దెనిమిది, ముప్పైరెండు."

"యింకా ఎందుకు బుకాయిస్తారు – ఆ ముసలాయన్ని ఆడిపోసుకుంటూ?"

" ఏమిటే నువ్వనేది?"

"ఇంతకీ మీ పక్కనున్నది పద్దేనిమేదేళ్ళదా? ముప్పై రెండేళ్ళదా?"

"అబ్బా! వాళ్ళిద్దరూ మగాళ్ళే."

"నామీద ఒట్టే."

"ఒట్టు."

"మీకు చాలా బాధగా వుంది కదూ."

"నీ బొంద."

"కిటికీ తలుపులు మేకులేస్తే, తలుపు తీసుకొని బయటి కిటికీలోంచి విసరవచ్చుకదా!"

"ఆ పనే చేశా! అప్పటికే గోదావరి దాటేసి గట్టు వచ్చేసింది."

"పోనీ తిరుగు ప్రయాణంలో వెయ్యచ్చుకదా."

"ఏమో! నువ్వన్నిసార్లు గుచ్చి గుచ్చి చెప్పావు. నేనేదో సెంటిమెంటుగా ఫీలయ్యాను. నిడదవోల్లో రాజమండ్రి వెళ్ళే ట్రయిను సిద్ధంగా వుంటే ఎక్కేశాను."

"ఉద్ధరించారు. మీ మకాం ఎక్కడ?"

"అప్సరా హోటల్, రూమ్ నంబరు 101."

"హోటలా! తలుపులు గట్టిగా బిగించుకోండి. ఫేను వేసుకో వద్దు. మీకిట్టే జలుబు చేస్తుంది. రేపుదయమే ఫోనుకొట్టి లేపు తాను."

"ఎక్స్టెండ్ ప్లీజ్."

"ఇంకా ఏమిటండీ అర్ధరాత్రి అంకమ్మ శివాలు."

"ఏదో ఒకటి మాట్లాడవే, నాకు నిద్దరట్టేదాకా."

"గోదావరిలో రాగిదబ్బు ఎప్పుడేస్తారుట?"

"పొద్దున్న లేచీలేవడంతో ఆపనిచేసి ఈస్టుకోస్టు ఎక్కేస్తా."

"పాటోళీ పూర్తిగా తిన్నారా?"

.... .... ....

"మజ్జిగ పులుసులో ఉప్పు తక్కువైనట్టుంది. విడిగా పొట్లంలో కట్టి ఉంచా, వేసుకోలేకపోయారా?"

.... ..... ....

"ఇదిగో మిమ్మల్నే... ఇంతలోనే మొద్దు నిద్ర... మిమ్మల్నే...ఫోను పెట్టేస్తున్నాను."

**మర్నాడుదయం ...**

"హలో! హలో!"

"నేనే నే."

"ఏవండీ! నిజంగా మీరు మీరేనా?"

"ఒట్టు – నీతోడు."

"హమ్మయ్య, పొద్దుట్నుంచీ ఎంత కంగారు పెట్టేశారండీ. ఇది మీకు మూడోసారి మీకు ఫోను చెయ్యడం. అసలు మీరు బయటికి ఎందుకు వెళ్ళారు?"

"ఎందుకేమిటీ" గోదాట్లో స్నానం చెయ్యడానికి, బ్రహ్మడి చేత సంకల్పం చెప్పించుకొని, నువ్విచ్చిన రాగిడబ్బులు పడేసి దండం పెట్టడానికి."

"ఇంకా నయం. రాత్రికి రాత్రి మీరు ఏ టాక్సీయో కట్టించు కొని నిన్నటి పాపిష్టి రైలును బెజవాడలో పట్టుకొని ఎక్కేశారేమో నని ఎంతో భయపడిపోయాను. మీరెంతకైనా సమర్ధులు."

"ఇంతకీ ఏమైందే?"

"ఏమవటమేమిటండీ? మీరు రేడియో వినలేదా?"

"లేదు."

"నిన్న మీరెక్కిన రైలు, కాజీపేట ఇవతల గూడ్సుబండిని ఢీ కొట్టి తిరగబడిందట. అందులోని ప్రయాణీకులు బతికి బట్టకడ తారన్న నమ్మకం లేదట."

"అయ్య బాబోయ్."

"అవునండి. ఆ గోదావరి తల్లే మిమ్మల్ని రక్షించింది."

"కాదే! నీ సెంటిమెంటే నన్ను కాపాడింది."

kucheri
Your Home for Local Events

This service is absolutely free!!!

Single site to Post & get information on local musical events in US, Canada & India.

- Organizers – Publish your events and get visibility. Registration & login required
- Music Lovers – Attend and enjoy the music. No login or registration required.
- Artists – Engage & Plan

http://www.kucheri.com/




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

# అన్నమయ్య పద కవితా విశిష్టత

(శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య గారి 609 వ జయంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం)

**"మధు బాబు"**

తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య, కడప జిల్లా లోని తాళ్లపాక గ్రామంలో మే 9, 1408 లో జన్మించారు. అన్నమయ్య సంకీర్తనా సేవ సంగీత, సాహిత్య, భక్తి పరిపుష్టం. అన్నమయ్యకు పూర్వం కృష్ణమాచార్యుల వచనాలవంటివి ఉన్నా గాని అవి "అంగాంగి విభాగం లేక, అఖండ గద్య ధారగా, గేయగంధు లుగా" ఉన్నాయి. శివకవుల పదాలగురించి ప్రస్తావన ఉన్నాగాని అవి లభించడంలేదు.



మనకు లభించేవాటిలో అన్నమయ్యవే తొలిసంకీర్తనలు గనుక అతను "సంకీర్తనాచార్యుడు",'పదకవితా పితామహుడు" అయ్యాడు. భగవంతుడ్ని ద్యానించే విషయంలో, మానవాళిని ప్రేమించడం గురించి తెలియజేస్తూ మానవతా విలువలతో జీవితాన్ని ఎలా సంతోషంగా ఉంచుకోవచ్చో అన్నమయ్య తన కీర్తనల ద్వారా తెలియబరిచాడు. తన సంకీర్తనలను, అచ్చతెలుగు పదాలతో, తెలుగు నుడికారంతో, అలతి అలతి పదాలతో, అందంగా తీర్చి కూర్చాడు అన్నమయ్య. నాడు వాడుకలో ఉన్న పదాలను ఉపయోగిస్తూనే, ప్రజలను చైతన్యవంతులను చేశాడు. ప్రజలందరూ పాడుకునే విధంగా, పాడుకుంటూ అర్థం చేసుకునేలా, వాటిని ఆచరించేలా వాడుకభాషలో ఈ సంకీర్తనల సంకలనం జరిగింది. అందుకే అవి ఒకరి నుండి ఒకరికి సంక్రమిస్తూ, నేటికీ బహుళ ప్రచారంలో ఉన్నాయి. అన్నమయ్య కీర్తనల్లో పెళ్ళిపాటలు, జోల పాటలు, గొబ్బిళ్ళపాటలు, ఏలపాటలు, సంవాదపాటలు, తుమ్మెదపాటలు, కోలాటపుపాటలు, సువ్విపాటలు, చిందు పాటలు, తందానపాటలు ... ఇలా ఎన్నో రకాలున్నాయి.

కీర్తనల్లోగల విషయాన్ని బట్టి భక్తిపాటలు, శృంగార కీర్తనలు, వేదాంతకీర్తనలు, సాంసారికకీర్తనలు, వేడుకపాటలు,వ్యక్తిత్వ పాటలు మున్నగునవి కలవు. అచ్చతెలుగుకి కొద్దిపాటి మార్పులు చేసి జానపదబాణీలలో సంకీర్తనలను తయారుచేసి, పల్లెప్రజలు కూడా వాటిని పాడుకుని ఆనందించేలా ఉంటాయి అన్నమయ్య సంకీర్తనలు.'**తందనానా ఆహి**', '**సిరుత నవ్వులవాడె సిన్నక్క**', '**వేడుకుందామా**'... అంటూ జానపదుల వ్యవహార పదాలను, వారిపైన భాషలో, బాణీలో రచించాడు అన్నమయ్య.

ఆనాడే సమసమాజ స్థాపనకు నాంది పలికిన సంఘ సంస్కర్త అన్నమయ్య. **బ్రహ్మ మొక్కటే పరబ్రహ్మమొక్కటే** కీర్తనలో... **ఛండాలుడుండే భూమి, బ్రాహ్మణుడుండే భూమి ఒక్కటే. బ్రహ్మమొక్కటే**... అంటూ సమ సమాజం గురించి ఎలుగెత్తి చాటాడు. '**నానాటి బ్రతుకు నాటకము**' సంకీర్తనలో... ఎవరు ఎంత బాగా బ్రతికినా, ఎంతహీనంగా బ్రతికినా ఈ బ్రతుకంతా నాటకమే. చివరకు కైవల్యం చేరడమే అందరికీ కావలసింది. '**చావు, పుట్టుక లు రెండే నిజాలు. నట్టనడిమీ సిరి నాటకము**'... అంటూ మూడే మూడు ముక్కల్లో జీవితసత్యాలను వేదాంతధోరణిలో బోధించాడు.

'**ఛీ ఛీ నరులదేమి జీవనము**' కీర్తనలో... నరులజన్మ ఏం జన్మ. అడవిలో మృగం, ఆకాశంలో పక్షులు కూడా స్వేచ్ఛగా ఉన్నాయంటూ వాపోయాడు. '**కడుపెంత తాకుడుచు**' సంకీర్తనలో... తిండి కోసం మానవుడు పడే యాతనను తనదైన వేదాంత ధోరణిలో పలికించాడు. '**మనుజుడై పుట్టి మనుజుని సేవించి**' సంకీర్తనలో... మనిషిని మనిషి సేవించడాన్ని నిరసించాడు. "**పరుల మనసుకు ఆపదలు కలుగజేయు పరితాపకరమయిన బ్రతుకేలా**" అన్న కీర్తనలో వ్యక్తి నడవడిక ఎలా ఉండాలో వివరించిన వ్యక్తిత్వ వికాస నిపుణుడు అన్నమయ్య. మనుష్యుల్లోని జడత్వాన్ని పారద్రోలి కార్యోన్ముఖుల్ని చేసే "**మహినుద్యోగి కావలె మనుజుడైన వాడు**" అన్న అన్నమయ్య పాటను పరిశీలిద్దాం.

**మహినుద్యోగి కావలె మనుజుడైన వాడు**

**సహజి వలె నుండి ఏమి సాధింపలేడు!**

ఈ లోకంలో మనిషన్నవాడు ఉద్యోగి కావాలి అంటున్నాడు అన్నమయ్య. ఇక్కడ "ఉద్యోగి" అంటే ప్రయత్నించే వాడు, పాటుపడే వాడు అని అర్థం.

**వెదకి తలచుకుంటే విష్ణుడు కానవచ్చు**

**చెదరి మరచితే సృష్టి చీకటౌ!**

**పొదలి నడిచితేను భూమెల్లా మెట్టి రావచ్చు**

**నిదిరించితే కాలము నిమిషమై తోచు!**

చెదరి పోవడం" (losing focus) అన్నది ఆధునిక జీవితంలో చాలా మంది ఎదుర్కొనే సమస్య. మన ఎటెన్షన్ కోసం సెల్-ఫోన్లూ, సవాలక్ష విషయాలూ ప్రయత్నిస్తూనే ఉంటాయి, మనని గెలుస్తూనే ఉంటాయి. ఒక లక్ష్యాన్ని మనసులో ప్రతిష్ఠించుకుని, అప్పుడప్పుడు కాస్త చలించినా, చలనాన్ని మాత్రం ఆపకుండా, దారి తప్పకుండా, సాగే నేర్పరితనం కావాలి అంటున్నాడు అన్నమయ్య. ఆలోచనని ఆచరణలోకి పెట్టడానికి ఎంతో శ్రమించాలి. బద్ధకం వదిలించుకోవాలి. కోరుకున్న గమ్యం ఎంత సుదూరంగా ఉన్నా కనీసం ఒక అడుగైనా వెయ్యగలగాలి. ఆ అడుగుని నడకగా, తర్వాత గమనంగా మలచుకోవాలి. అందుకే అన్నమయ్య "**పొదలి నడిస్తే మొత్తం భూమినే చుట్టిరావొచ్చు!**" అంటున్నాడు. మనం ఏమరపాటుగా ఉంటే తెలియకుండానే జీవితం మొత్తం చేజారిపోతుంది. "**నిదురిస్తూ ఉంటే కాలం ఓ నిమిషంలా మాయమైపోతుంది**" అన్న అన్నమయ్య మాటలు సమయం విలువని తెలియజెప్పే స్ఫూర్తిదాయకమైన ప్రబోధాలు!

**వేడుకతో చదివితే వేదశాస్త్ర సంపన్నుడౌ**

**జాడతో నూరకుండితే జడుడౌను!**

**ఓడక తపసియైతే ఉన్నతోన్నతుడౌ**

**కూడక సోమరి ఐతే గుణహీనుడౌను!**

లక్ష్యాన్ని చేరడానికి మనని మనం ప్రేరేపించుకున్నాక, అడుగు ముందుకేశాక, ఆ లక్ష్యసాధనలో మనకి కావలసింది జ్ఞానం (knowledge). దీంతో పాటూ నైపుణ్యం కూడా. ఇవి శ్రద్ధగా, కుతూహలంతో సమకూర్చుకోవలసినవి కానీ కేవలం మొక్కుబడిగా ప్రయత్నిస్తే దక్కేవి కావు. అన్నమయ్య చెప్తున్నది ఇదే! "శ్రద్ధగా చదివితే వేదశాస్త్ర పారంగతుడివి అవుతావు, నామమాత్రంగా చదివితే మూర్ఖుడిగా మిగులుతావు" అంటున్నాడు. అలాగే లక్ష్యసాధనలో కావలసిన ఇంకో ముఖ్యమైన లక్షణం ఓటములకి తల్లడిల్లకుండా ఉండగలగడం! ఉన్నతమైన శిఖరాలను అధిరోహించేటప్పుడు ఎప్పుడూ పైపైకి ఎగబాకుతూనే ఉండడం కుదరకపోవచ్చు. అప్పుడప్పుడు కొంత కిందకి పడొచ్చు, కొన్ని సార్లు కిందకి దిగాల్సి రావొచ్చు కూడా. ఇలా కిందకి దిగినా మళ్ళీ పైకి చేర్చే మార్గాన్ని చూసుకుంటూ సాగడమే తెలివంటే. అన్నమయ్య "**ఓటములకి తలవంచని తపసివైతే మహోన్నతుడివౌతావు**" అంటున్నాడు.

**మురహరు గొలిచితే మోక్షము సాధించవచ్చు**

**వెరవెరగక ఉండితే వీరిడియౌను!**

**శరణంటే శ్రీవేంకటేశ్వరుడు రక్షించును**

**పరగ సంశయించితే పాషండుడౌను!**

ఎంత పరితపించినా, ఎంత పరిశ్రమించినా కొన్నిసార్లు ఫలితాలు మన చేతిలో ఉండవు. గాఢంగా కోరుకున్నది దక్కనప్పుడు తీవ్ర నిరాశకి గురవుతాము. ఓటమి మన అసమర్థతనీ, అల్పత్వాన్నీ గుర్తుచేస్తుంది. నీ వంతు కర్తవ్యం నిర్వర్తించు, మిగిలినది దైవ నిర్ణయం! బరువంతా నువ్వే మొయ్యడం ఎందుకు, నీ బండలని ఆ ఏడుకొండల వాడికి అర్పించు అంటున్నాడు. ఇదే కర్మ సిద్ధాంతం. ఇదే మోక్షాన్ని సాధించే మార్గం కూడా. "మోక్షసాధనకి నీ ప్రయత్నమే సరిపోదు, ఆ మురహరుని కరుణ ఉండాలి. ఈ ఉపాయం తెలియకపోతే నువ్వు ఒట్టి అవివేకిగా మిగులుతావు" అన్న అన్నమయ్య మాట ప్రాపంచిక సాధకులకి కూడా శిరోధార్యం.

వివిధ జానపద గేయ లక్షణాల్ని ఆకళింపు చేసుకోవటం, భగవంతునితో మమేకం చెందటం, లోకపరిశీలనాశక్తిని కలిగి ఉండటం, వాడుక భాషకు ప్రాముఖ్యత ఇవ్వటం, జీవిత తత్వాన్ని విడమరిచి చెప్పటం, ఇవీ అన్నమయ్య కీర్తనల గొప్పతనానికి మూలకారణాలు.

న్యూజెర్సీ తెలుగు కళా సమితి వారు సంగీత త్రిమూర్తుల ఆరాధనోత్సవాలను నిర్వహించిన విధంగా, అన్నమయ్య పేరిట ఒక కార్యక్రమం నిర్వహిస్తే, అతనిని సముచితం గా గౌరవించినట్లు అవుతుంది.

# BALACHANDAR JAYARAMAN CPA LLC

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**719 Inman Avenue, Suite # 201, P.O. Box 117**
**Colonia, NJ 07067**
**www.jayaramancpa.com**

**Email: Bala@JayaramanCPA.com**
**732-943-7605 (Tel)**
**732-539-0924 (Cell)**
**732-909-7122 (eFax)**

**Member: AICPA**
**Member: NJSCPA**
**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation**

**Low Cost / High Quality Service**

## Prompt & Individual Attention by a CPA

**On-Time Performance**

**High Customer Satisfaction**

- *Tax Planning, Preparation and Representation*
- *Accounting and Auditing Services*
- *New Business Consultation*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*

*For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL BALA JAYARAMAN CPA @ 732-943-7605*

## లక్ష డాలర్లు

స్రవంతి

రావు నా చిన్నప్పటి స్నేహితుడు. మా ఇద్దరి మధ్య చెప్పుకోతగ్గ స్నేహం మిగలడానికి కారణము మా ఇద్దరి ఇళ్ళు ప్రక్క ప్రక్కనే ఉండడం, ఇద్దరం మా ఊర్లో ఉన్న ఎలిమెంటరీ స్కూలునుండి ఆంధ్రా యూనివర్సిటీలో ఎమ్. యస్. సి వరకు కలిసి చదవటం కావచ్చు. తరువాత పి.హెచ్. డి. చేయడానికి రావు అమెరికా వెళ్ళాడు.నేను ఆంధ్రాయూనివర్సిటీలోనే ఉండి పోయాను. చాలామంది 'రావు వెళ్ళాడుగా, నువ్వెందుకు అమెరికా వెళ్లలేదని అడిగినప్పుడు ఏం సమాధానం చెప్పాలో తోచక నవ్వేసే వాడ్ని. 'అమెరికా తప్పక వెళ్ళాలి' అనిగాని 'అమెరికా వెళ్ళకూడదు, జననీ జన్మభూమి అనుకొని ఈ దేశంలో ఉండి పోవాలి' అనిగానీ నేనెప్పుడూ ప్రత్యేకంగా అనుకోలేదు. రావు కూడా 'అమెరికా వెళ్ళకపోతే నా జన్మ వ్యర్థం' అన్నంత గట్టికోరిక ఉన్నవాడు కాదు. అవకాశం వచ్చింది వెళ్ళాడు.

రావుని ఏడేళ్ళ తరువాతగానీ చూడడం పడలేదు. ఈ మధ్య కాలంలో మామధ్య కొన్ని ఉత్తరాలు, నూతన శుభాకాంక్షలు నడిచాయి. ఈ ఏడేళ్ళలో నా పి.హెచ్.డి., పెళ్ళి కూడా అయిపోయి ఆంధ్రాయూనివర్సిటీలో లెక్చరర్ గా చేరిపోయాను. రావు కూడా పి.హెచ్. డి. అయిపోయిందని, పెళ్ళిచేసుకోవడానికి ఇండియా వస్తున్నానని రాశాడు. రావు ఇంట్లో వాళ్ళు రావు వచ్చిన వెంటనే చూడడానికి సిద్ధంగా కొన్ని పెళ్లి సంబంధాలు మాట్లాడారు. ఇక రావు రావడం అమ్మాయిల్ని చూసి ఎవరు నచ్చారో చెప్పడమే మిగిలింది. ఏడేళ్ళ తరువాత వస్తున్న రావుకోసం వాళ్ళింట్లో వాళ్ళే కాదు, ఊరంతా ఎదురు చుసారుట. అందరికన్నా ముందు రావుని ఆహ్వానించే అదృష్టం నాకే దక్కింది నేను విశాఖపట్నంలో ఉండడం వలన. రావు వాళ్ళమ్మా నాన్నల ని తీసుకొని విమానాశ్రయానికి వెళ్ళాను. ఇన్నేళ్ళ తర్వాత రావుని చూసినందుకు ఆనందం, వేషంలో భాషలో వచ్చిన మార్పుకి ఆశ్చర్యం కలిగాయి. నన్ను చూచి రావు కూడా ఆనంద పడ్డాడు. ఇన్నేళ్ళ తర్వాత కూడా మా స్నేహం మరుగున పడలేదు. ఇంటికి వచ్చిన తర్వాత భోజనం చేసి విశ్రాంతి తీసుకొని సాయత్రం మావూరు వెళ్ళిపోయాడు రావు తన తల్లితండ్రులతో కలిసి. ఆ కొద్ది సేపట్లో రావుతో ప్రత్యేకంగా మాట్లాడినట్లనిపిం చలేదు నాలుగు కుశల ప్రశ్నలు తప్ప.



పది పదిహేను రోజుల్లో రావు పెళ్లి నిశ్చయమయి పోయింది. పెళ్లిబట్టలు కొనడానికి వచ్చినప్పుడు రావు ఓ రెండు రోజు



లు మా ఇంట్లో గడిపాడు. ఓ రోజు సాయత్రం రావు, నేను కలిసి ఆంధ్రాయూనివర్సిటీ, మేము ఇంతకు ముందున్న హాస్టల్, తర్వాత బీచ్ కి వెళ్ళాం. అమెరికా జీవితం గురించి, తను ఇండియా తిరిగి వచ్చే విషయం అడిగాను.

అప్పుడు మొదలయింది ఈ లక్షడాలర్ల కథ. అమెరికా లో తన విద్యార్థి జీవితం, కొత్త సంస్కృతిలో పూర్తిగా ఇమడలేక, భారతీయ సంస్కృతిని పూర్తిగా విడవలేక ఆ రెండు పద్ధతుల్ని ముడివేయాలనే భారతీయుల ప్రయత్నాలూ చెపుతూ తనకి ఇండియా తప్పకుండా వచ్చేయాలనే ఉందనీ, కానీ కనీసం ఓ పదేళ్ళు పడుతుంది రావడానికని చెప్పాడు. "ఉద్యోగం దొరకదని అనుమానమా?" అని అడిగాను. "అదికాదు ఇన్నాళ్ళు విద్యార్థి గా గడిపానుకదా, వచ్చిన డబ్బులు అంతంత మాత్రంగానే సరిపోతాయి. ఇకనుంచి ఎంతో కొంత వెనకేసుకొనే అవకాశం ఉంటుంది. పైగా ఇండియా తిరిగి వచ్చేటప్పటికి హండ్రెడ్ థౌజండ్ డాలర్లు (లక్ష డాలర్లు) బ్యాంకులో ఉంటే గాని వెనక్కి రావడం తెలివైన పని కాదు" అన్నాడు. తర్వాత 'లక్ష డాలర్లు' ఎందుకు వెనకేసుకురావాలో రావు చెప్పిన వివరణ

వివరంగా చెప్పడం అనవసరం. ఎందుకంటే ఆ వివరణలో చాలా వరకు మారుతున్న, మారబోతున్న భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రసక్తే ఎక్కువుంది కాబట్టి. రావుతో మాట్లాడిన తర్వాత నాకర్థమైనవి రెండే రెండు విషయాలు.

ఒకటి రావు తొందర్లో ఇండియా తిరిగి రావడంలేదని, రెండవది లక్ష డాలర్లు వెనకేసుకొనేంత వరకూ తిరిగి రాడని. పదేళ్ళలో లక్షడాలర్లు మిగిలేంత జీతం వస్తుందా అని అడగడం మర్యాదకాదు కాబట్టి అడగలేదు. రావు పెళ్ళైన వెంటనే భార్యతో సహా అమెరికా వెళ్ళిపోయాడు. మళ్ళీ ఎన్నాళ్ళకో అనుకుంటూ వీడ్కోలు చెప్పేను. మరో ఐదేళ్ళు గడిచిపోయాయి. ఈలోగా రావుకి గ్రీన్ కార్డ్, మంచి యూనివర్సిటీలో ఉద్యోగం వచ్చాయి. చెల్లెళ్ళిద్దరికీ కట్నమిచ్చి మంచి సంబంధాలు స్థిరపరచడానికి తండ్రికి సాయం చేశాడని మా ఊళ్ళో అందరూ రావు ప్రయోజకత్వాన్ని పొగిడారు. ఈ ఐదేళ్ళలో నా జీవితంలో కూడా చెప్పుకోతగ్గ మార్పులు వచ్చాయి. వంశం నిలపడానికో కొడుకు, ఇంటికి మహాలక్ష్మిలా ఓ కూతురు పుట్టారు. నేను మా అమ్మానాన్నలకి ఏకైక సంతానం కావడం వలన రావులా చెల్లెళ్ళ బాధ్యతలు, తమ్ముళ్ళ చదువుల బాధ్యతలు నాకు లేవు. నా బ్రతుకు నేను బ్రతుకుతున్నాననే తృప్తి నాకు, మావాళ్ళకి ఉంది. ఊళ్ళో ఉన్న ఇల్లు, పొలం వదిలి మా అమ్మా నాన్న నాదగ్గరకు రారు. నేలకోమారు మావూరు వెళ్లి అమ్మా నాన్నలని చూసి వస్తుంటే లోకం బుద్ధిమంతుడంటుంది నన్ను.

చెల్లెళ్ళ పెళ్ళిళ్ళకు రావు తన భార్య లతతో వస్తున్నాడని తెలిసి ఆనందించాను. ఆ పెళ్లిళ్లకు నేను కూడా నా కుటుంబంతో వెళ్లి ఈ హడావిడంతా అయాక విశాఖపట్నంలో మా ఇంట్లో ఓ నాలుగు రోజులు గడపమని రావుని, లతని ఆహ్వానించేం. వాళ్ళున్న నాలుగు రోజులు హాయిగా గడిపాం అందరం కలిసి. పగలంతా ఊర్లో తిరగడం, రాత్రిళ్ళు కబుర్లు. అమెరికాలో ఆడవాళ్ళ జీవితం గురించి లత మా ఆవిడతో, అమెరికాలో రీసెర్చి, ఉద్యోగాలు గురించి రావు నాతోనూ చాలా విషయాలు చెప్పారు. ఆ మాటల్లోనే రావు లక్ష డాలర్ల కథ ఎంతవరకు వచ్చిందని అడిగాను.

"ఈ పదేళ్ళలో లక్షలో వందోవంతైనా మిగల్చలేకపోయానంటే నమ్ముతావా? చెల్లెళ్లిద్దరి పెళ్ళిళ్ళు, కట్నాలు, లత ఖాళీగా ఉంటే తనకి విసుగొస్తుందని ఉద్యోగం చేయాలంటే ఉప


CELEBRATING OUR 100TH ANNIVERSARY

WEIDEL REAL ESTATE

THE WAY HOME | SINCE 1915



Enhancing our clients experience through exceptional service, open communication, and expert marketing knowledge has been a Weidel tradition since 1915. I am proud to carry on this tradition by providing my clients with experience, dedication, professional knowledge and personal attention. Please contact me for all your Real Estate needs. Buying or selling a home is one of the most important decisions you make in your life. You need a knowledgeable and trustworthy Realtor for that job. You can trust me with that. I have a proven track record of helping my clients achieve their goals and can make your real estate transaction smooth, easy and stress free and a pleasant experience.

Member, National Association of Realtors.
Member, New Jersey Association of Realtors.
Member, Mercer County Association of Realtors.
Member, TREND, multiple listings

At the Courtyard | 190 Nassau St | Princeton, NJ 08540

**Prema Pinninti**
*Realtor / Sales Associate*

O: 609-921-2700
C: 908-938-4971
*ppinninti@weidel.com*

**WEIDEL.COM**

యోగపడుతుందని కంప్యూటర్స్ మాస్టర్స్ చదువుకయిన ఖర్చు వల్ల ఇప్పటివరకు ఏమాత్రం మిగలలేదు. తిరిగి వెళ్ళిన తర్వాత లత కూడా ఉద్యోగ ప్రయత్నం మొదలుపెడుతుంది. వచ్చే ఏడాది నుంచైనా ఎంతో కొంత మిగులుతుందనే ఆశ" అంటూ తన పరిస్థితి వివరంగా చెప్పాడు రావు.

అమెరికాలో పదేళ్లుండి ఏమీ వెనకేసుకు రాలేదంటే మీరు నమ్మినా నమ్మకున్నా నేను నమ్ముతా. రావు చెప్పినదంతా. ఎందుకంటే విశాఖపట్నంలోనే నెలకి రెండువేలు తెచ్చుకునేవాడు, అంతకు మూడింతలు తెచ్చుకునే నాలాంటి వాడు, నాకన్నా రెండింతలు సంపాదించే మరొకడు నెలకి ఎంత మిగుల్చుతున్నాం అంటే అందరం చెప్పే సమాధానం ఒకటే. 'ఏమీ మిగలటం లేదని; నెలాఖరుకి అప్పు లేకుండా గడిస్తే చాలని.' దీన్నే మనవాళ్ళు 'ఎంతచెట్టుకంత గాల'ని చక్కగా చెప్పారనిపించింది.

రావు భార్యతో కలిసి అమెరికా వెళ్ళిపోయాడు తిరిగి. మరో ఐదేళ్ళు గడిచిపోయాయి. నలభయ్యోపడిలో పడుతున్నాం. ఎంతో కొంత మార్పుండాలన్నట్లు యూనివర్శిటీ వాళ్ళు నన్ను 'రీడర్'ని చేశారు. పిల్లలు, వాళ్ళ స్కూలు చదువులు గట్రా జీవితం పరిగెడుతున్నట్లే ఉంది. ఈ ఐదేళ్ళలో రావు తమ్ముళ్లిద్దర్లో ఒకడ్ని ఇంజనీరుగాను, మరోకడ్ని డాక్టరుగాను చేయడానికి వాళ్ళ చదువు బాధ్యత రావు వహించడం వలన మా వూరి వాళ్ళు మరో మారు తమ శక్తికొద్దీ రావుని పొగిడారు.

రావు వాళ్ళ నాన్నగార్కి వంట్లో బాగాలేదని విశాఖపట్నం హాస్పటల్లో చేర్పించారని తెలిసి రావు ఒక్కడే ఇండియా వచ్చాడు అనుకోని విధంగా. అనుకోకుండా రావుని చూచే అవకాశం వచ్చినందుకు ఆనందమన్పించింది. పరీక్షలు చేసినందుకు, ఆపరేషన్ చేసినందుకు తర్వాత ఓ వారంరోజులు హాస్పటల్ లో ఉన్నందుకు యాభై వేలవరకు ఖర్చయిందంటే సామాన్యులకి కష్టం కానీ రావు అమెరికాలో ఉన్నాడు కాబట్టి సరిపోయింది. రావు 'లక్ష డాలర్లు' గురించి మళ్ళీ అడిగాను. రావు 'మామూలే' నన్నట్లుగా నవ్వి 'ఇద్దరు పిల్లలు పుట్టడం, కాన్పుల్లో సాయంచేయడానికి లత వాళ్ళమ్మగారు వచ్చి వెళ్ళిన ఖర్చులు, లత ఉద్యోగం చేయడంవలన పిల్లలకి బేబీ సిట్టింగ్స్, డేకేర్ సెంటర్స్ ఖర్చులు, తర్వాత అమెరికాలో ఇల్లు కొనడానికి బ్యాంకు వాళ్ళు


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

**We handle the health care needs of infants, children and adolescents.**

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

కొంత అప్పిచ్చినా రావు కూడా కొంతవరకు పెట్టాల్సి రావడం, తమ్ముళ్ళ చదువులకి ప్రతినెలా డబ్బు పంపించే బాధ్యత ఇద్దరూ లక్ష డాలర్లు మిగల్చగలడా? అసలు తిరిగి ఇండియా రాగలడా?' అన్న సందేహం నాకొచ్చింది. రావు మరో పదిరోజులుండి వెళ్ళిపోయాడు.

మరో ఐదేళ్ళు గడిచిపోయాయి. రావుకి తమ్ముళ్ళ చదువుల బాధ్యతలై పోయాయి. ఈలోగా తల్లితండ్రుల్ని అమెరికా పిలిపించుకొన్నాడు. అక్కడ కాలక్షేపం కష్టమంటూనే మనవలమీద మమతతో వెళ్లివచ్చారు. రావు తమ్ముళ్లిద్దరి పెళ్ళిళ్ళకి కుటుంబంతో సహా వచ్చాడు. పిల్లలకి ఇండియా చూపెట్టాలనే ఉద్దేశ్యంతో ఆరువారాలు సెలవు తీసుకొని వచ్చారు. వాళ్ళ పిల్లలకి తెలుగు సరిగా రాకపోయినా మా పిల్లల కాన్వెంటు ఇంగ్లీష్ ధర్మమా అని బాగానే కాలక్షేపం చేశారు నలుగురు పిల్లలు కలిసి. ఈమారు నేనడగక ముందే రావు తన లక్ష డాలర్ల గురించి చెప్పాడు. నాకు చెప్పాల్సిన బాధ్యత తనకుందని అనుకున్నాడేమో మరి!

లక్షడాలర్లలో పదోవంతు పోగేయడం కష్టమైపోయిందని, వాళ్ళ అమ్మా నాన్నగారు అమెరికా రావడానికయిన ఖర్చులు, వాళ్ళని అమెరికాలో ముఖ్యమైన ప్రదేశాలు త్రిప్పటానికయిన ఖర్చులు, పిల్లలు పెద్దయిన తర్వాత వాళ్లకి మంచి కాలేజీల్లో సీటు వస్తే చదువులకు కావాల్సిన డబ్బు సేవింగ్స్ లో ఉంచడం ... వగైరా. ఇలా అనంతమైన బాధ్యతల్లో మునిగిపోయానని చెప్పాడు. రావు వెనక్కి తిరిగి రాలేడోమో నన్పించింది.

రావు కుటుంబంతో అమెరికా తిరిగి వెళ్ళిపోయాడు. మరో ఐదేళ్ళు గడిచిపోయాయి. రావు సహాయంతో తమ్ముళ్లిద్దరూ అమెరికా వెళ్ళిపోయారు. ఉన్న ముగ్గురు కొడుకులు అమెరికాలో ఉండడం వలన తల్లితండ్రులని తమ దగ్గరకు వచ్చేయమని పట్టు పట్టడం వలన రావు తల్లితండ్రులిద్దరూ ఇండియా విడిచిపెట్టి కొడుకుల దగ్గరకు వెళ్ళిపోదామని నిర్ణయించుకున్నారు. వెళ్లేముందు ఇండియాలో వున్న పుణ్యక్షేత్రాలు చూద్దామని టూరిస్ట్ బస్ లో వెళ్లారు. ఆ బస్ ప్రమాదానికి గురవడం వలన దేవుళ్ళని చూద్దామని బయలుదేరినవాళ్ళు దేవుళ్ళతోనే కలిసిపోయారు. వెంటనే జరగాల్సిన పనులు కూతుళ్ళు, అల్లుళ్ళు చేసినా పెద్దకర్మ చేయాల్సిన బాధ్యత పెద్దకొడుకుగా తనదని రావు భార్యతో సహా ఇండియా సంపాదిస్తున్నా నాలుగైదు వేలు మిగలడం కష్టమైపోయిందట. ఆ కాస్తా మిగిలింది ఈ సమయానికి పనికొచ్చింది. 'రావు ఎప్పటికైనా యా వచ్చాడు. అనుకోకుండా జరిగిన ఈ మార్పుకి రావు తట్టుకోలేక పోయాడన్పించింది. 'ఇంకెవరున్నారిక్కడ నాకు' అన్న ధోరణి కన్పించింది రావు మాటల్లో. రావు ఇండియా తిరిగిరాడేమోనన్న అనుమానం నాకన్నాళ్ళూ ఉన్నా నిజంగా రాడేమోనని నాకు బాధన్పించింది. చిన్ననాటి స్నేహితుడవడం వల్ల నాకు తెలియకుండానే రావు తిరిగి ఇండియా వచ్చేరోజు కోసం నేను ఎదురు చూస్తున్నాననుకొంటా. రావుకర్థమయిందో లేదోగాని 'రావు ఇండియా రావడానికి లక్షడాలర్లు బ్యాంకులో ఉండడానికున్న సంబంధం కేవలం భ్రమ మాత్రమేనని నాకు తోచింది. రావు తిరిగి ఇండియా రావడానికి కారణం ఏమయి ఉంటుందాని ఆలోచించాను. ఏమీ దొరకలేదు.

ఈ ఐదు పదుల జీవితంలో రావు ఇండియాలో ఎన్నేళ్ళు గడిపాడో అంతకన్నా ఓ పదేళ్ళు ఎక్కువే అమెరికాలో గడిపాడు. నిజానికి రావుకి ఇండియాతో ఉన్న అనుబంధంకన్నా అమెరికాతో ఉన్న అనుబంధమే ఎక్కువ. అందుకనేమో అమెరికా వెళ్ళిన వాళ్ళు తిరిగి వెనక్కిరారని అనుకొంటారిక్కడ. రావు తిరిగి రాడన్న బాధతో రావుకి వీడ్కోలిచ్చాను.

రావు ఇండియా రావడం, లక్షడాలర్ల కథ మరిచి పోయాను. ఈలోగా నా పిల్లలు చదువు పూర్తవడం, ఉద్యోగాల్లో చేరడం, పెళ్ళిళ్ళు అయిపోవడం నా బాధ్యతలన్ని అయిపోయాయి. నేను రిటైర్మెంటుకి దగ్గర పడుతుంటే పుట్టిపెరిగిన ఊరికి పోయి ఉళ్ళో ఉన్న నా పొలాలు చూసుకుంటూ కాలక్షేపం చేద్దామని నిర్ణయించుకొన్నా.

ఓరోజు హఠాత్తుగా రావు వచ్చాడు. రావు మొట్టమొదటిమారు అమెరికా నుండి వచ్చినప్పుడు ఎంత ఆనందపడ్డానో మళ్ళీ అంత ఆనందమన్పించింది. బహుశా ఇక్కడున్న ఆస్తిపాస్తులన్ని అమ్మి వెళ్ళిపోవడానికొచ్చాడనుకొన్నా. కానీ నా నమ్మకాలు తారుమారు చేస్తూ రావు తను పూర్తిగా ఇక్కడ ఉండిపోవడానికొచ్చానన్నాడు. 'మరి లక్షడాలర్ల సంగతేమిట'ని అడిగాను. రావు నవ్వేసి 'లక్షడాలర్లు పోగేయలేకపోయాను కానీ లక్షడాలర్లు సంపాదించిన తర్వాత ఇండియా వచ్చేసి పుట్టిపెరిగిన పల్లెటూరిలో

ప్రశాంతంగా పుస్తకాలు చదువుకొంటూ జీవితంలో చివరిదశని గడిపేద్దామనుకొన్న 'కల' నాగుండెల్లో నిండిపోయింది. ఉరుకులు పరుగులు లేకుండా ప్రశాంతంగా గడపడానికి మన ఊరు రావడానికి లత ఒప్పుకోవడం నా అదృష్టం. లక్షడాలర్లు వెనకేసుకో లేకపోయినా లక్ష డాలర్ల విలువ చేసే నా కల నిజం చేసుకోవ డానికొచ్చాన' ని చెప్పాడు. రావు చెప్పింది వినగానే బాల్యంలో మొదలైన మాస్నేహం మళ్ళీ కొనసాగబోతున్నందుకు ఆనంద మన్పించింది. (ఫిబ్రవరి 1999 "రచన" సౌజన్యంతో)

## జీవితం నేర్పిన పాఠాలు

అజీమ్ ప్రేమ్ జీ, బెంగళూరు (ఇండియా)

(బొంబాయి మేనేజ్ మెంట్ అసోసియేషన్, ఎ.ఐ.ఎమ్.ఏ సంయుక్తంగా నిర్వహించిన 'యువతని తీర్చిదిద్దే కార్యక్రమం' సదస్సులో 'విప్రో' సంస్థ స్థాపకుడు అజీమ్ ప్రేమ్ జీ చెప్పిన సంగతులు. ఆయా సంస్థలు, శ్రీ ప్రేమ్ జీ సౌజన్యంతో ఇక్కడ మీకోసం ... మీ పిల్లల కోసం.)

"మీ అందరి మధ్య ఉండటం చాలా ఆనందంగా ఉంది. నా శిరోజా లు నలుపు నుంచి, మిరియపు పొడి, ఉప్పు కలగలసిన రంగులోకి, చివరికి అవి మిరియపు రంగు కోల్పోయి కేవలం తెల్లటి ఉప్పు రంగులోకి మారిపోయేసరికి, నేను యవ్వనం యొక్క ప్రా ముఖ్యతని గ్రహించగలిగాను. అదే సమయంలో ఈ దీర్ఘ ప్రయాణంలో నేను నేర్చుకున్న పాఠా లని అస్వాదించగలిగాను. మీరు మీ జీవిత ప్రణాళికను రూపొందించుకోవడంలో అవి మీకు ఉపయోగపడగలవన్న ఉద్దేశ్యంతో వివరిస్తున్నా ను." నేను నేర్చుకున్న ...



**మొదటిపాఠం:** మనం ఎప్పుడూ కూడా మనలో ని బలమేదో తెలుసుకొని దానితోనే ప్రారంభించాలి . ఇక్కడో కుందే లు కథ చెప్పాలి మీకు. ఓ కుందేలు, కుందేళ్ళ స్కూల్లో చేరింది. కుందేళ్ళన్నిటిలాగే అది గెంతగలదు. కాని ఈదలేదు. సంవత్స రాంతంలో దానికి గెంతడంలో ఎక్కువ మార్కులు వచ్చాయిగానీ ఈతలో ఫెయిలయ్యింది. దాని తల్లితండ్రులు వ్యధ చెందారు. "ఇక గెంతడం ఎలాగూ వచ్చుగా, అది మానేసి ఈత నేర్చుకో" అంటూ స్విమ్మింగ్ స్కూల్లో చేర్చారు. ఏం జరిగిందో తెలుసా? కుందేలు గెంతడం కూడా మరచిపోయింది! ఇక ఈత అంటారా...ఈదే కుందే లుని మీరెన్నడయినా చూసారా? మనకు ఎందులో నైపుణ్యం ఉందో తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, దాన్ని ఆస్వాదించడం కూడా అంతే ముఖ్యం. మన బలమే మనలోని లోపాల్ని సరి దిద్దుకునే శక్తినిస్తుంది

**రెండో పాఠం:** కష్టపడి సంపాదించిన రూపాయి ఆయాచితంగా లభించిన ఐదురూపాయల క న్నా విలువైనది. నా స్నేహితుడు తన ఎనిమి దేళ్ళ మేనకోడలి గురించి ఓ కథ చెప్పాడు. ఆ పిల్ల ఎప్పుడూ ఉదయపు అల్పాహారం గురించి అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉంటుందట. వంట వాడు ఎన్నివిధాల వంటకాలు చేసినా ఆ పిల్ల తీరు మారలేదు. చివరికి నా స్నేహితుడు ఆమె ని ఒక సూపర్ మార్కెట్ కు తీసుకెళ్ళి రెడీ-టు-ఈట్ పాకెట్ కొనిచ్చాడు. ఆ పిల్ల ఇంటికి వచ్చి, వేడినీటిలో ఆ పదార్థం వేసింది. అది చాలా రుచిగా అనిపించిందట. ఇక్కడ తేడా ఏమిటంటే - తనే ఆ ఆహారాన్ని వండింది! ఇక నా జీవితంలో నేను కనుగొన్నదేమిటంటే – మనం కష్టించి సంపాదిం చినది మాత్రమే సంతృప్తినిస్తుందన్నది. అయాచితంగా దొరికింది, సులభంగా వస్తుంది. సులభంగానూ పోతుంది. అన్న నానుడి లాంటిదే.

**మూడో పాఠం:** క్రికెట్ నుంచి, ఆ ఆటలో ఎవరూ ప్రతిసారీ వంద పరుగులు చెయ్యలేరు. జీవితంలో ఎన్నో సవాళ్లు. కొన్ని గెలుస్తాం, కొన్ని ఓడిపోతాం. గెలుపుని ఎంజాయ్ చెయ్యండి, కానీ తల కెక్కించుకోకండి. అలాచేస్తే యిక మీరు అప్పటికే అపజయం బాట పట్టినట్లే. ఒకవేళ మీ ప్రయత్నంలో మీరు అపజయం పొందితే అది


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

సహజ పరిణామంగానే భావించండి. కృంగిపోకండి. అపజయాని స్వీకరించి, అందులో మీ భాగమెంతో తరచి చూసి, నేర్చుకుని మళ్ళీ ముందడుగు వేయండి. ఇక్కడ ముఖ్యమైన విషయ మేమంటే – ఓటమి పాలైనప్పుడు – '**నేర్చుకున్న పాఠాన్ని కోల్పోకండి**'.

**నాల్గవ పాఠం:** వినయం యొక్క ముఖ్యత్వం, ఒక్కోసారి అనిపిస్తూ ఉంటుంది– జీవితం ఇంతటి సంపద, పేరు ప్రఖ్యాతులు యిచ్చింది. దీనికంతటికీ 'నేను తగుదునా' అని. మనం ఎందరికో ఋణపడి వున్నాం – మన తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, మన సీనియర్లు యిలా. వీరందరూ మనకి ఎంతో సహాయం చేశారు. అది మనమేనాడూ తీర్చలేని ఋణం. కానీ చాలా మంది వారికి జీవితంలో జరిగిన కొరతల గురించే ప్రస్తావిస్తూ ఉంటారు. జరగ వచ్చు. ఎవరూ పర్-ఫెక్ట్ కాదు. కానీ ముందు మనం పొందిన వాటికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి. జీవితంలో ఏదీ శాశ్వతం కాదు. కానీ ఒక బాంధవ్యం ముగిసిన చేదు అనుభవంగా కాక, వారు పంచిన మంచిని జ్ఞాపకాల పుటల్లో మిగుల్చుకుని ఆనందించాలి. వినయం వివేకాన్నిస్తుంది.

**ఐదో పాఠం:** మనం ఎప్పుడూ కూడా ఉన్నత శ్రేణికై కృషి చెయ్యాల న్నది. మనకన్న పై మెట్టులో వున్న వ్యక్తులని చూసి ఇందుకు పూనుకోవడం ఓ పద్ధతి. వారు విభిన్నంగా చేసే విధానాలను చూసి నేర్చుకోండి. కానీ ఇలా ఉన్నతంగా ఉండాలనుకుంటే సరి పోదు. అందుకు పూర్తిగా మనస్సు లగ్నం చెయ్యాలి. **ఎక్సలెన్స్ అన్నది ఒక చర్యకాదు. ఒక అలవాటు.** ఉత్తేజపూరితమైన ఓ కవిత లోని వాక్యాలు జ్ఞాపకం వస్తున్నాయి. '**మీరు చేరుకున్న గమ్యం మీ ఊహని మించి వుండాలి**'. అదీ భూలోక స్వర్గం అంటే...చివరకి, మీ ఏకైక పోటీదారు మీరే!

**ఆరవ పాఠం:** వ్యతిరేక పవనాలు వీస్తున్నా లక్ష్యాన్ని విడిచి పెట్ట కండి. ఇవి ఎలాంటి హెచ్చరికా లేకుండా హఠాత్తుగా వస్తాయి. ఒక్క విషయం గుర్తుంచుకోండి. యిది ఒక పరిక్ష లాంటిదే, మిమ్మ ల్ని మరింత ధృడంగా చేసేందుకే. ఇది కూడా ఒక ఎనిమిదేళ్ళ పిల్లకి సంబంధించిన కథే. నా స్నేహితుడి కుమార్తె. ఆ పిల్ల జిగ్-సా-పజిల్ తో అర్ధరాత్రి దాకా అవస్థ పడింది. కానీ పూర్తి చెయ్య లేకపోతుంది. "విడిచి పెట్టెయ్యి. రేపొద్దున్న ప్రయత్నించు" అన్నా డు నా స్నేహితుడు. ఆ పిల్ల తండ్రివైపు వింతగా చూస్తూ, "డాడీ ... నేనెందుకు మానాలి? అన్నీ ముక్కలూ ఇక్కడే వున్నాయి. వాటిని ఒక ఆర్డర్ లో పేర్చాలంతే" అంది. ఓపికతో ప్రయత్నిస్తే ఏ సమస్యనైనా అధిగమించి విజయం సాధించగలం.

**ఏడవ పాఠం:** మార్పుకి ద్వారాలు తెరవండి. కానీ విలువల విష యంలో రాజీ పడకండి. మహాత్మాగాంధీ సదా చెప్పేవారు – "మీరు మీ మనసు కిటికీ తెరవండి. కానీ ఆ మారుతం వేగానికి కొట్టుకు పోకండి." విలువలు, నిజాయితీ, అంకితభావం, దయ, వినయం – ఇవి తరతరాలుగా జీవిస్తూనే వున్నాయి. చివరికి, ఒక వ్యక్తిని వ్యక్తీకరించేవి అతని సాధనాలకన్నా ఈ విలువలే! అడ్డదారు లవైపు ఆకర్షితులు కాకండి. ఈ అడ్డదారులు దారి తప్పించి, మీరు గమ్యం చేరడానికి చాలా దూరం ప్రయాణించేలా చేస్తాయి.

**చివరి పాఠం:** మన ఐడియాలమీద మనకి పరిపూర్ణ విశ్వాసం ఉండాలి, ఇతరులు అవి తప్పని చెప్పినా. ఒక వార్తాపత్రికలమ్మే అతని దుకాణానికి ఒక కోపిష్టి కస్టమర్ వస్తుండేవాడు. ప్రతి ఉద యం వాకింగ్ కి వచ్చినప్పుడల్లా ఆ దుకాణం అబ్బి అతనికి 'విష్' చేసేవాడు. కానీ ఆ వ్యక్తి పట్టించుకోకుండా ఓ పేపర్, కట్టలోంచి లాక్కుని చిల్లర పైసలు విసిరేవాడు. ఆ అబ్బి మాత్రం వినయంగా "థాంక్యూ సర్" అనేవాడు. ఆ దుకాణం అబ్బికి ఓ అసిస్టెంట్, చిన్న కుర్రాడు. "మీరంత యిదిగా ప్రవర్తిస్తుంటే ఆయనేంటి అంత యిదిగా ప్రవర్తిస్తున్నారు ... మీరెందుకు తిరిగి యిదిగా సమాధానం చెప్ప కుండా 'థాంక్యూ' అంటారేమిటి?" అనడిగాడు. ఆ అబ్బి నవ్వి, "అతని స్వభావం అది. నా స్వభావం యిది. అతనలా విసురుగా ప్రవర్తించడం మానలేడు, నేనిలా ఉండకుండా ఉండలేను. అయి నా అతని కోపం నా వినయాన్ని శాసించేలా నేనెందుకు మారాలి?" అన్నాడు.

జ్ఞాపకం ఉంచుకోండి – **"గెలవగలను అన్న నమ్మకం గలవారే గెలవగలరు. అలాగే ప్రార్థన అన్నది కూడా మీరు కష్టాల్లో ఉన్న ప్పుడు మాత్రమే ఉపయోగించే 'స్పేర్ వీల్' కాదు. మీ జీవితాంతం మిమ్మల్ని సరైన దారిలో ప్రయాణింపజేసే 'స్టీరింగ్ వీల్".**

(ఇదీ యువతరానికి అజీమ్ ప్రేమజీ ఆ సదస్సులో అందించిన సందేశం సారాంశం.)

## ఈ సంచికలో ప్రచురించిన కథల గురించి ...

తెలుగు సాహిత్యంలో అనేక సాహితీ ప్రక్రియలున్నాయి. నవల, కథ, కథానిక, చిన్న కథ , మరీ చిన్న కథ లేదా కార్డు కథ అందులో చాలా ప్రసిద్ధమయినవి. ఇందులో నవల పరిధి చాలా పెద్దది. ఒక తరం లేదా కొన్ని తరాలకి సంబంధించిన విశేషాలు ఒక నవల విశ్లేషిస్తుంది. ఉదాహరణకి విశ్వనాథ వారి "**వేయి పడగలు**", గొల్లపూడి మారుతీ రావు గారి "**సాయంకాలమయింది**" నవలలు. కథ పరిధి ఒక వ్యక్తి, లేదా వ్యక్తుల జీవితాలకి సంబం ధించినదయి వుంటుంది. ఉదాహరణకి పెద్దిభొట్ల సుబ్బరామయ్య గారి కథలు. మధ్యతరగతి తెలుగు కుటుంబాల్లో ఉండే సమస్య లని, సంఘర్షణల్ని విశ్లేషిస్తాయి. కథానిక లేదా చిన్న కథ అన్న దాని పరిధి చాలా చిన్నది. దీన్ని ఇంగ్లీషులో "స్కెచ్" అనికూడా అనచ్చు. దీనిలో సాధారణంగా ఇతివృత్తం, సంవిధానం లేదా సీక్వెన్సు ఏమీ వుండదు. ఒక సంఘటన కూడా ఒక చిన్న కథ లేదా స్కెచ్ గా వ్రాయవచ్చు. లేదా ఈ రోజుల్లో వస్తున్న "డయా స్పోరా" సాహిత్యంలో అధిక భాగం ఇవే అని చెప్పచ్చు. ఇవి నిడివిలో ఒకటి నుంచి మూడు-నాలుగు పేజీల వరకూ ఉంటాయి.

ఈ సంచిక తరువాయి పేజీల్లో మేము మీకోసం ప్రసిద్ధి గాంచిన రచయితల కథానికలు, స్కెచ్-లతో బాటు, ఈనాటి "అమె రికా" రచయితల రచనలుకూడా ఇస్తున్నాం. దీనికి కారణాలు రెండు.

ఒకటి: నాటితరం లబ్ధ ప్రతిష్టులయిన రచయితలతో ఈ నాటి మన రచయిత(త్రు)లు పోటీ పడగలరన్న గర్వం.

రెండు: ఈ రచనలు చదివిన తరువాత ఇలాంటి రచనలు మీరు కూడా చెయ్యగలరన్న విశ్వాసం. ( అవి తెలుగు జ్యోతిలో ప్రచురణకు ఇస్తారన్న ఆశ!)

ఈ కథలతో బాటు ఆ కథలు ప్రచురించబడిన పుస్తకాల ముఖపత్రాలు కూడా ప్రచురించాం. ఈ పుస్తకాలు కినేగేడాట్-కాం, అ.జో.వి.భొ. ఫౌండేషన్ వెబ్ సైట్లలో దొరుకుతున్నాయి. ఇంకా ఇండియా వెడితే నవోదయ, విశాలాంధ్ర వారుకూడా ఈ పుస్తకాలు అమ్ముతున్నారు. ఈ పుస్తకాల్లో వున్న మిగతా రచనలు పాఠకు నికి మృష్టాన్న భోజనమే! ఇంక ఈ కథలేమిటో చూదాం.

గత శతాబ్దం ఎనభయ్యవ దశకంలో పురాణం సుబ్రహ్మణ్య శర్మ గారు "పురాణం సీత" అన్న కలం పేరుతొ "ఇల్లాలి ముచ్చ ట్లు" అని వ్రాసేవారు. ఈ రచనలు గడుసరి అయన ఇల్లాలు తన భర్తని దాపు పెట్టి ఆనాటి వ్యక్తులమీద, వ్యక్తిత్వాలమీద, మనవ సంబంధాలమీద, కొండొకచో మానవ మానసిక – సాంఘిక దౌర్బ ల్యాలమీద చురకలు పెట్టేవిగా ఉండేవి. ఉదాహరణకి వార్తల్లో "ఆకా శంలో ఫ్లయింగ్ సాసర్లు" అన్న వార్త వస్తే – పురాణం వారి ఇల్లాలు "వంటింట్లో ఎగిరే పళ్ళేలు" అని ఆ వార్తపై వ్యంగోక్తులు విసిరేది. ఈ రచనలు ఎంతో ప్రసిద్ధి పొందాయి. మేము ప్రచురించిన స్కెచ్ -తన పుస్తకాలు ఎక్కడ బడితే అక్కడ పడేసి వెతికిమ్మని ఆర్డరేసే మతి మరపు భర్తల మీద వ్యంగోక్తి.

ఈ వరుసలోనే మనకి సుపరిచితురాలయిన రచయిత్రి, మన తెలుగు జ్యోతి సంపాదకులలో ఒకరయిన శ్రీమతి దశిక శ్యామల గారు "అమెరికా ఇల్లాలి ముచ్చట్లు" అని వ్రాసారు ( ...స్తు న్నారు). ఈ అమెరికా ఇల్లాలి ముచ్చట్లు కూడా అమాయక చక్ర వర్తి అయిన మొగుడిమీద విసుర్లే! (అమెరికా అయినా అమలా పురం అయినా భార్యకి భర్తే లోకువ అని వేరే చెప్పక్కరలేదని మీకనిపిస్తే – మేమేమీ అభ్యంతర పెట్టం.) ఈ సంచికలో ప్రచురిం చిన అమెరికా ఇల్లాలి ముచ్చటలో-పురాణం వారి ఇల్లాలి పంధా లోనే అమెరికా ఇల్లాలు మొగుడి మతిమరపు మీద విరుపులు విరుస్తుంది. పైగా నేను లేకపోతే మీ బతుకేమవుతుందాని జాలి చూపిస్తూ.

ఈ రెండు స్కెచ్-ల్ని చదివితే శ్యామలగారి రచన ప్రసిద్ధు లయిన "పురాణం" వారి రచనని తలపిస్తుంది. భార్యలు వారి భర్త లతో పడే పాట్లు దశాబ్దాలు గడచినా మారలేదని; ఖండాలు దాటి అమెరికా వచ్చినా మార్పులేదని. జీవితంలో జరిగే చిన్న చిన్న సంఘటనలు కూడా మీ రచనలకు ముడిసరకు కావచ్చని ఈ కథలు మనకి సూచిస్తాయి. ఈ విషయం కొంచం ఆలోచంచండి. తెలుగు జ్యోతిలో "అమెరికా భర్తల పాట్లు" అన్న పేరిట శ్రీభావరాజు మూర్తిగారు ఈ ముచట్లకు భర్తల రెస్పాన్స్-లాంటి ఒకటి రెండు స్కెచ్-లు వ్రాసారు. ఇదికూడా గమనార్హం.

తరువాతి కధానిక "పుణుకుల బుట్టలో లచ్చితల్లి". కధా రచయితగా ప్రసిద్ధిపొందిన శ్రీ సత్యం శంకరమంచి గారి కధా సంకలనం "అమరావతి కధలు" నుండి సేకరించబడింది. ప్రస్తుత ఆంధ్రరాష్ట్ర రాజధాని అమరావతి నేపధ్యంలో వ్రాయబడిన ఈ కధలు ఒక్కొక్కటీ తేనెలో ముంచి తీసిన పనసతొనల్లాంటివి. ముళ్ళపూడి వేంకటరమణ గారి మాటల్లో ***"... తెలుగుజీవన విశ్వరూపానికి మూడు పుటల్లో – మూడు వాక్యాల్లో – మూడు మాటల్లో ఈ కధలు అద్దం పట్టి చూపాయి***". "పుణుకుల బుట్టలో లచ్చితల్లి" కధ కృష్ణా నది తీరంలో పుణుకులమ్ముకున్న సుబ్బాయి నలభై ఎకరాలకి, మూడు భవంతులకి, లక్షలమీద వడ్డీ వ్యాపారానికి అధిపతి అయ్యికూడా తన గతాన్ని మరవని "సామాన్యుడు". అదే కధలో బుచ్చయ్య అనే పేరును హేమంత కుమార్ గా మార్చుకున్న సుబ్బాయి మనవడి ఆధునిక సంస్కృతిలో డొల్లతన్నాన్ని రెండు వాక్యాల్లో ఎండగడతారు. రెండు పేజీల కధలో సుబ్బాయి జీవితాన్ని మొత్తం ఆవిష్కరించడం ఈ కధ గొప్పతనం.

"మా కాంతం" కధానిక, తెలుగు సాహిత్యంలో సుప్రసిద్ధులయిన కధకులు శ్రీ మునిమాణిక్యం నరసింహారావు గారి "కాంతం కధలు" నుంచి సంక్షిప్తీకరించబడినది. కాంతం కధలు కూడా "ఇల్లాలి ముచ్చట్లు" లాగే మునిమాణిక్యం వారి ఇల్లాలు (ఊహా సుందరి కావచ్చు) వారిమీద విసిరే విసుర్లు – చమత్కార సంభాషణలతో వుంటుంది. అయితే ఈ కధలన్నీ చదివితే కాంతం వ్యక్తిత్వం పూర్తిగా అవగతమవుతుంది. మొదట్లో అమాయకురాలిగా చిత్రీకరింపబడ్డ కాంతం – పోను పోనూ గడసరిగా, గడుగ్గాయిలా మారి మునిమాణిక్యంవారికే చురకలు పెడుతుంది. తెలుగు హాస్య రచయితల్లో ఎన్నదగ్గ మునిమాణిక్యం నరసింహా రావు గారి రచనల్లో మణిపూస "కాంతం కధలు".

ఈ సంచికలో ఆఖరి కధానిక ("లాస్ట్ బట్ నాట్ లీస్ట్") శ్రీ డొక్కా ఫణికుమార్ రచన "లెక్కల పరీక్ష". ఇది కధ అనడం కన్నా స్కెచ్ అనడం భావ్యం గా వుంటుంది. రచయిత- లెక్కల మేష్టార్లు, లెక్కల పరీక్షలతో తన అనుభవాన్ని ఈ స్కెచ్-లో మనకి వివరించినా, మనందరం ఈ విషయాలతో కనక్ట్ అవుతాం. ఎందుకంటే మనమందరం ఈ పరిస్థితి అనుభవించిన వాళ్ళమే కనుక. ఎవరో కొందరు తప్ప మనం స్కూలుకెళ్ళే రోజుల్లో "నాకు లెక్కలన్నా,మా లెక్కల మేష్టారన్నా చాల ఇష్టం" అన్నవాళ్లు చాల తక్కువమంది. ఇలాంటి రచనలు చెయ్యడం సులువని అనే సాహసం నేను చెయ్యను గానీ, ప్రయత్నం చేయచ్చనేది నా పాయింటు.

మేమీ కధల్ని ప్రచురించడంలో ప్రధాన ఉద్దేశ్యం – మీకు మంచి రచయితల్ని , రచనల్ని పరిచయం చెయ్యడమే కాకుండా, ఒక రచనా ప్రక్రియని మీకు పరిచయం చేయడం కూడా. ఈ సంచికలో ప్రచురించిన కధానికలేవీ ఆయా రచయతల అనుమతితో ప్రచురించినవి కావు. కధానిక, చిన్న కధ, లేదా స్కెచ్ అన్న ప్రక్రియని సోదాహరణం గా మీకు పరిచయం చెయ్యడానికి చేసిన మా ప్రయత్నంలో భాగంగా అంతర్జాలం నుంచి సేకరించడం జరిగింది. అందుకే ఈ రచనలు ప్రచురించబడ్డ వారి కధాసంపుటాల్ని పరిచయం చేస్తూ, వాటి ముఖపత్రాలు ప్రచురించాం. రచయితలూ సహృదయంతో అర్ధం చేసుకుంటారని ఆశిస్తాం.

చివరిగా ... ఈ కధలూ, ఇలాంటి కధలూ చదవండి. మీ అనుభవాల్ని ప్రోదిచేసుకుని మీరు కూడా ఇలాంటి రచనలు చేయడానికి ప్రయత్నించండి. "సాధనమున పనులు సమకూరు ధరలోన ..." అన్న వేమన వాక్యాన్ని మర్చిపోకండి.







పురాణం సీత

ఏమిటండీ వెతుకుతున్నారు ? మీ పుస్తకాలు కాని, మీ కాగితాలు కానీ ముట్టుకుంటే ఒట్టు!

ఒక చోట పెట్టి ఒక చోట వెతుకుతారు. అయినా ఇంటి నిండా ఈ దిక్కుమాలిన పుస్తకాలొకటమ్మా! అలమర్లన్నీ నిండి పోతున్నా యి. బల్లమీద...గూళ్ళ లోనూ, కిటికీలోనూ, పక్కలమీద నా నెత్తిమీద ఎక్కడ పడితే అక్కడ పుస్తకాలు! ముఖ్యమైన కాగితాలు, ఉత్తరాలు చదువుతూ ఏదో పుస్తకంలో పెట్టేసి మర్చిపోతారు. కనపడకపోతే నా మీద ఎగిరి పోతారు. ఆడదానికి బద్ధకమూ, మగవాడికి పరధ్యాసా పనికి రాదమ్మా!

నేను మీ బల్ల కెలికేసా నంటున్నారా? మీ పెన్ను ... తాళం చెవులు ... కళ్ళజోడు కనపట్టం లేదా? పిల్లలున్న ఇల్లు, ఎక్కడ వస్తువు అక్కడ ఎలా ఉంటుంది చెప్పండి? మీ కలంతో రాయవద్దని ఎన్ని మాట్లు చెప్పాననుకున్నారు? అయినా సరే, వాళ్ళ పెన్నులు కనిపించకపోతే బల్ల మీద ఎదురుకుండా ఉన్నది కదా అని మీ పెన్ను రాము, రమ బళ్ళోకి పట్టుకుపోతారు. నాన్న గారి వస్తువులు ముట్టుకోకూడదన్న జ్ఞానం వాళ్లకి ఎప్పుడొ స్తుందో.




ఇదిగో! కళ్ళజోడు ఇక్కడ పెట్టి అక్కడ వెతుకుతున్నారు. ఈ పుస్తకాల మధ్య పడిపోయింది. అవతల కుంపట్లో చారు మరిగి పోతోంది. కేరియరు సర్దాలి. మళ్లీ బాబు పలక వెతికించాలి. బూట్లు పాలిష్ చేయాలి. సాక్స్ ఉతికినవి వెతికి తీయాలి. మీకు కూడా అన్నీ వెతికి చేతికందీయటానికి నాకు తీరిక ఎక్కడ ఉంటుంది చెప్పండి?

అన్ని విషయాలెందుకు ఒక్క మాటు ఆలోచిస్తారూ? ఆ చేతులు తిప్పుకుంటూ ఆ పచార్లేమిటండీ? మీలో మీరు మాట్లాడుకుంటూ ... మీలో మీరు నవ్వుకుంటూ ఉంటారు. బయట కూడా ఇలానే ఉంటారా? ఆ పుస్తకాలన్నీ చదివి ఇలా తయారవుతున్నారు. మిమ్మల్ని చూస్తుంటే ఏమిటో ఒకప్పుడు నాకు భయం భయంగా ఉంటుందండీ! ఆ చేతిలో పుస్తకం ఇలా ఇచ్చి ఓ మారు అలా బజారుకెళ్ళొస్తారా? పంచదార అయిపొయింది. నిన్న రాత్రి పచ్చడి మెతుకులు తిన్నాము. ఈ పూటైనా కూరలు తెస్తారా? వంకాయలు మీకు ఏరడం తెలీదు. అరిటి కాయలు ... బంగాళదుంపలు పట్రండి. గోంగూర వద్దు. మిరపకాయలు... నూనె మింగేస్తుంది. పచ్చిమిరపకాయలు, అల్లం, ఉల్లిపాయలు మర్చిపోకండి. మీరు పరధ్యానంగా అటు ఇటూ చూస్తూవుంటే కేజీకి అరకేజీయె తూస్తారు. బాబ్బాబు పుణ్యముంటుంది. రాసుకోడానికి కూర్చోకండి. వారానికి రెండుసార్లైనా బజారుకెళ్ళి ఏవో తెచ్చి నా మొహాన తగలెయ్యక పోతే ఏం పెట్టి వండుతాను? కాళ్ళు, చేతులు పెట్టి వండాలి. నా ఖర్మ! బతిమాలినా నయాన చెప్పినా, మొత్తుకున్నా వినరు. అప్పుడే బట్టలు వేసుకున్నారూ? ఎక్కడికీ....మీటింగుకా...అయితే నేను ఇంత సేపటి నుంచీ చదివిన చదువంతా గాలిలో కలసి పోయింది. ఆ డబ్బులక్కడ పెట్టండి. నేనే వెళ్ళి వీధిలో పడతాను తగుదునమ్మా అంటూ. ఇంకా స్నానం చేయాలి. తల దువ్వుకోవాలి. బట్టకట్టుకుని బొట్టు కాటుకా పెట్టుకుని తెవిలి వెళ్ళాలంటే చాలా సేపు పడుతుంది. ఇల్లు పనిపిల్లకు వప్పచెప్పి వెళ్ళితే దానికి ఏ క్షణాన ఏ బుద్ధి పుడుతుందో... ఏవేనా ఎత్తుకు పోతే? ఒక నేతి గరిట పోతే మళ్ళీ కొనుక్కోలేం?

అయ్యో! వెళ్ళిపోయారు. నేనిలా వాగుతుంటే వాక్కుంటే వాక్కుంటుంది...దీని వాగుడు మనకేం లక్ష్యం అని నా మొహాన కొట్టినట్టు వెళ్లిపోయారా? అవున్లెండి...నన్ను కట్టుకున్నారు. ఈ సంసారమంతా నా వల్ల పెరిగిన సంసారమే కదా? మీరు మహారాజులు...దిక్కుమాలిన జన్మమ్మా ఏం జన్మ ఆడ జన్మ ? ఓ సినిమా కెళ్ళాలంటే దీనికి ముక్కు తుడవాలి, దానికి మూతి తుడవాలి, వాడికి నీళ్ళు పోయాలి! ఈ మూకనంతా సవరించి లాగులూ చొక్కాలు కట్టి సిద్ధం చేస్తే ఆయన ఇంతమందినీ వెంటేసుకుని వీధిలో కెళ్ళటానికి సిగ్గుపడిపోతారు. ఆ సంగతి చెప్పలేక పది రూపాయలిస్తాను, మీరంతా వెళ్ళిరండి...ఆ తెలుగు సినిమాలు నాకు బోరు కొడతాయి అని తప్పించుకుంటారు. రిక్షా కూడా బేరవాడ నివ్వరు. అడిగినదంతా ఇచ్చేయాల్సిందే. అంచేత

ఈ ఇల్లు నాకు రాసి పెట్టివుంది. ఈ సంసారం నా పీకకు ఉరిత్రాడు. నన్ను ఎన్ని రకాలుగా ఏడిపించాలో అన్ని రకాలుగా మీ ఇష్టం వచ్చినట్లు ఏడిపించండి! డ్రస్సు వేసుకుని జోళ్ళు టకటక లాడిం చుకుంటూ, మాటా మంతీ లేకుండా వెళ్ళిపోయారు గదూ? ఇంట్లో ఉన్నంతసేపు చిరాకు పడిపోతూ ఉంటారు. నా మొహం చూసే అనుకుంటాను.

అయ్యో! నా మతి మండిపోనూ... ఏదీ చంటిపిల్ల ఎక్క డా? ఇక్కడే ఆడుకుంటున్నదే ... ఏదీ నా చిన్న చిన్న కాసులు? నా వజ్రమాణిక్యాలూ? నా వరహాల దివ్వె? నా అపరంజి బొమ్మా ... ఎక్కడ దాక్కున్నావ్? వోసి నీ ... ఈ మంచం కింద ఏం చేస్తు న్నావే? రామ్మా ... లాల పోస్తాను. బూడిద బుస్సమ్మ లాగు న్నావు. ఎందుకే ఆ బోసినవ్వులూ ? అక్కా ... అన్నయ్యల పుస్తకాలన్నీ చింపుతున్నావా మూల కూ ర్చుని ...వాళ్ళొచ్చి ఏడుస్తారే టైమెంతయింది?

రేడియో కట్టేసారే ... వాళ్ళకీ ఇళ్ళు వాకిళ్ళు ఉండవూ? ఆ రేడియో ముందు అరుస్తూ కూర్చుంటే ఇంట్లో ఇల్లాళ్ళేవ యిపోతారు? నాలాగే తిట్టుకుంటూ తిమ్ముకుంటూ ... దిక్కుమాలి న జీవితాలు ... ఆడబతుకే మధురం అన్నట్ట ఎవడో ... పిల్లలు ఈ మొగుడు ఈ సంసారం నా చుట్టూ చక్రంలా తిరుగుతోంది. నేను లేకపోతే....

అయ్యో! నా మతిమండా-టిఫిన్ చేసి పెట్టడం మర్చి పోయాను. పాపం తినకుండా వెళ్ళిపోయారు. కడుపులో ప్రేగులు అరుస్తాయి. దిక్కుమాలిన దాన్ని నా కెందుకు? నాకూ అక్కర్లేదు టిఫిను ...

***

ఆడదాని మనసు, వాళ్ళ భావాలు ...ఇబ్బందులు.....ప్రేమలు, పురాణం వారికి తెలిసినట్టు ఇంకెవ్వరికీ తెలియదు అంటే అతిశయో క్తికాదు. “పురాణం సీత” అన్న పేరుతో ఆ రోజుల్లో వారు రాసిన “ఇల్లాలి ముచ్చట్లు” చూసి ఆడది కనుకే ఇంత బాగా రాస్తోంది అని జనాలం దరూ అనుకునేవారట! మధ్య తరగతి ఇల్లాలి మనసుని తేటతెల్లంగా పాఠకుల ముందు పరవటంలో పురాణం వారిది అందెవేసిన చెయ్యి! ఆ కోవలోకి చెందినదే “పుస్తకాలు పరధ్యాస” అన్న ముచ్చట. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ... పరధ్యానంగా ఉంటూ...వెతుక్కుంటూ.. తన వస్తువులు కనపడక పోవటానికి పెళ్ళాం- పిల్లలే కారణం అనే మొగుళ్ళే లోకంలో ఎక్కువ శాతం ఉంటారు. అటువంటి మొగవాళ్ళు, ఉన్న సమయాన్ని, వాళ్ళ ఆలోచనల్ని ఎప్పుడూ బైటవాళ్ళకే కేటాయిస్తున్నప్పుడు ,ఇంటి ఇల్లాలికి వచ్చే చిరాకుని ... కోపాన్ని పురాణం వారు అత్యంత సహజంగా చూపిస్తారు. మళ్ళీ ... భర్త మీద ఆ కోపం ఎంతో సేపు ఉండదన్న సత్యాన్ని కూడా మనకు చక్కగా గుర్తుచేస్తారు!

తెలుగుదేశం ఇల్లాలికే కాదు, అమెరికా ఇల్లాలికి కూడా “పరధ్యాసపు మొగుడితో” పాట్లు తప్పవని అసలు ఇదంతా బ్రహ్మగారి తప్పిదమంటూ తేల్చి చెప్పిన ఓ అమెరికా ఇల్లాలి ముచ్చటను కూడా ఈ సంచికలో(తిరిగి) ప్రచురిస్తున్నాం. జ్ఞాపక శక్తిని అతి పొదుపుగా వాడుకునే మొగాళ్ళను, మొగుళ్ళుగా భరిస్తున్న ఇల్లాళ్ళు, వాళ్ళ అనుభవాలను అక్షర రూపంలో పెట్టి “తెలుగు జ్యోతి” తో పంచుకుంటారని మా ఆశ!!

***

## మతిమరుపు

**శ్రీమతి శ్యామలాదేవి దశిక**

ఏమిటీ.. ఏదో ఆలోచిస్తూ దోవ తప్పారా? ఇంటికి రావడం ఆలస్యం అవుతుందా? నేను పక్కన లేకపోతే ఇంతే! మీకు రానురాను మతి మరపు ఎక్కువైపోతోంది. మీ బుర్ర మీ కంట్రోల్లో ఉండదు కదా! నేను మీతో మాట్లాడుతూనే ఉంటాను ... మీ పాటికి మీరు మీ ఆలోచనల్లో ఉంటారు. అయినా అంతలేసి ఆలోచన్లు ఏం ఉంటా యిట? ఎప్పుడూ అలా ఆలోచిస్తూ ఉంటే బుర్ర వేడెక్కి పోదుటండీ? పోనీ ఆ ఆలోచనల్లో నేనూ, పిల్లలు ఉంటామా అంటే అదీ లేదు. వెర్రివెర్రి ఆలోచనల్తో టైమంతా వృధా

చేస్తుంటారు. ఇంట్లో సోఫాలో కూర్చుని పరధ్యాసలో పడితే ఫరవాలేదు గానీ, ఇలా రోడ్లెక్కి కార్లు నడుపుతూ పరధ్యాసలో పడితే ప్రమాదం కాదుటండీ? అందుకే మీరు ఒక్కరే బయటకు వెళ్ళారంటే భయం నాకు. అలా అని అస్తమానం తోకలా మీవెంటే ఉండాలంటే నాకు ఎలా కుదురుతుందీ? ఇంటినీ పిల్లల్నీ ఎవరు పట్టించుకుంటారుటా?

ఈ సంసారం అంతా నామీద పడేసి, చీకూ చింతా లేకుండా మీపాటికి మీరు మీ ప్రపంచంలో విహరిస్తూ ఉంటారు. చిన్నప్పుడు మా తాతయ్యను చూసి పరధ్యాస-మతిమరుపు మగాళ్ళకు ముసలి వయస్సులో వస్తుందనుకునే దాన్ని. అది తప్పని మిమ్మల్ని చూసిం తర్వాత తెలుసుకున్నాను. పెళ్ళికి ముందు నన్ను చూడ్డానికి మీరు వచ్చినప్పుడు “నీ పేరేమిటీ?” అని మా మామయ్య అడిగితే చూపులన్నీ నామీదే ఉన్న మీరు “శ్రీ లక్ష్మి” అని చెప్పారు. పెళ్ళి తంతు పూర్తి అవగానే మా అక్కయ్యలు మనల్ని గుమ్మం దగ్గర ఆపేసి పేర్లు చెప్పమంటే “సత్యన్నారాయణ” అని చెప్పారు. మా వాళ్ళందరూ ఫక్కున నవ్వారు!



అసలు ఈ మతిమరుపు మీకే కాదు, మిమ్మల్ని సృష్టించిన ఆ బ్రహ్మదేముడి క్కూడా ఉంది. మీ మగాళ్ళను సృష్టిస్తూ ఆయన పరధ్యాసలో పడి మీకు జ్ఞాపకశక్తిని ఇవ్వడం మర్చిపోయాడు. వెంటనే సరస్వతీ దేవి గుర్తు చేస్తే, చేసిన తప్పు దిద్దుకోవడానికి ఆడవాళ్ళను సృష్టించి మీ జ్ఞాపకశక్తి కూడా మా మొహాన రాసి, ఈ మతిమరపు మొగాళ్ళను పెళ్ళి చేసుకుని మీ పాట్లు మీరు పడండన్నాడు!

మొదటిసారిగా ఈ దేశం వచ్చిన నన్ను ఎయిర్ పోర్ట్ నుంచి ఇంటికి తీసికెళ్తూ దోవ తప్పారు. తీరా ఇంటికి చేరుకున్నాక నన్ను వాకిట్లో నిలేసి డుప్లికేట్ కీ కోసం బిల్డింగ్ మేనేజర్ దగ్గరకు పరిగెత్తారు గుర్తుందా? ఆఫీసుకు లేటు అయిపోయిందీ అంటూ హడావిడిగా బయలుదేరుతారు. కారు దగ్గరకు వెళ్ళి తాళాల కోసం తడుముకుంటారు. కావాల్సినప్పుడు కళ్ళజోడు కనిపించదు. మీ వాలెట్ ఏ పాంటు జేబులోనో పెట్టేసి మర్చిపోతారు. ముఖ్యమైన ఆఫీసు పేపర్లు ఎక్కడో పెట్టుకుని ఇంట్లో వెతుక్కుంటారు. చెకప్పుకు డాక్టరు దగ్గరకు వెళ్ళి మీ అనారోగ్యం సంగతి చెప్పడం మర్చిపోతారు. ఏమన్నా అంటే ఆయన అడగలేదు అంటారు. ఎరక్కపోయి మిమ్మల్ని బజారు పంపిస్తే చెప్పిన వస్తువు ఒక్కటీ పట్టుకురారు. బ్రెడ్డు తెమ్మంటే బటరు తెస్తారు ... రాసిచ్చాను కదండీ అంటే చీటీ ఎక్కడో పోయిందంటారు. షాపు వాళ్ళు ఇచ్చే రిసీట్లు ఎక్కడో పెట్టి మర్చిపోతారు. ఫలానా వాళ్ళింటికి ఫలానా రోజున వెళ్ళాలండీ అంటే అప్పుడు మాత్రం బసవన్నల్లే తలూపుతారు. తర్వాత నాకెప్పుడు చెప్పావు అంటూ నన్నే నిలేస్తారు.

మీకు మీ ఉద్యోగ వ్యవహారాలు ... ఊళ్ళో వ్యవహారాలమీద ఉన్న ధ్యాస ఇంట్లో వాళ్ళ మీద ఉండదు. ఇంటి సంగతులు ఏవీ మీకు పట్టవు కదా? పిల్లలు స్కూల్లో ఉన్నప్పుడు వాళ్ళు సరిగ్గా ఏ క్లాసులు చదువుతున్నారో కూడా మీకు గుర్తుండేది కాదు. పిల్లల టీచర్లవరో తెలీదు ... వాళ్ళ ఫ్రెండ్స్ ఎవరో తెలీదు. బయట వాళ్ళంటే గుర్తుండరు. అలా అని అయిన వాళ్ళైనా గుర్తుంటారా అంటే అదీ లేదు.

ఫోనుకు చెయ్యి అడ్డం పెట్టి, “వాడి పేరేమిటీ?.....దీనికి పిల్లలెంతమందీ?...మా చెల్లెలు మొగుడి పేరేమిటీ?” అంటూ అడిగేసి పబ్బం గడుపుతారు.! మీకు ఇష్టం లేని పనులు, కష్టమైన పనులు చెయ్యకుండా తప్పించుకోడానికి సులువైన మార్గం “మతిమరుపు”.

అన్నింటికీ గుర్తులేదు...మర్చిపోయాను అంటూ హోల్ సేల్ లో చెప్పే మీకు, ఆఫీసు నుంచి ఫోన్ వస్తే మాత్రం ఎక్కడలేని జ్ఞాపకశక్తి ఠక్కున లేచి కూర్చుంటుంది! ఆఫీసులో ఎవడన్నా నా బోటివాడు కాస్త తప్పు చేస్తే చాలు, “యూజ్ లెస్ ఫెలోస్...దే షుడ్ రిమెంబర్ దీజ్ థింగ్స్” అంటూ ఇంతెత్తున మండి పడతారు. ఆఫీసుకెళ్ళారంటే ఇల్లు గుర్తుండదు ... పనిలో పడ్డారంటే భోజనం సంగతే గుర్తుండదు. అలసిపోయి ఇంటికొచ్చి సోఫాలో అక్కడే చిన్నపిల్లాడల్లే నిద్రపోతారు. మన పెళ్ళయినప్పటి నుంచీ అనుక్షణం మిమ్మల్ని చూసుకోడంతోటే సరిపోతోంది నాకు.

రేపు నేను లేనప్పుడు ఎలా బతుకుతారో ఏమో ...

# పుణుకుల బుట్టలో లచ్చితల్లి

కీ.శే. శ్రీ సత్యం శంకరమంచి

అమరావతికీ, ధరణికోటకీ మధ్య కృష్ణ ఒడ్డున ఓ పెద్ద చింతచెట్టుంది. రాత్రిళ్ళు ఆ చింతచెట్టు పక్కలకి ఎవరూ వెళ్ళరు. అక్కడ దయ్యాలు తిరుగుతుంటాయని భయం. ఆ చింతచెట్టు వయస్సెవరికీ తెలియదు. కాపు కాయటం ఎప్పుడో మానేసింది. ఉదయంపూట రోజూ కృష్ణకి స్నానానికి వచ్చే అవధాన్లుగారు చేతులు నొప్పులు పుట్టేదాక రాళ్ళు విసరగా విసరగా గుప్పెడు చింతకాయలు రాలేవి. వాటిని భద్రంగా తడికొంగున మూటగట్టుకెళ్ళి వాళ్ళావిడకిస్తే ఆవిడ "కృష్ణమ్మ ఇవ్వాళ పచ్చడికిచ్చిందా?" అంటే అవధాన్లుగారు ఆ మాటల్నే తిరిగేసి "రేపు పప్పు చేసుకోమంది" అనేవాడు.



పదిగంటల ప్రాంతాన ఆ చింతచెట్టు నీడన సంచలనం మొదలవుతుంది. పుట్టలోంచొచ్చే చీమల్లా ఒకళ్ళ వెనకాల ఒకళ్ళు అక్కడకి చేరుకుంటారు. రెండుమూడు జట్లుగా విడిపోతారు. ఆ నేలమీదే చతికిలపడి పేకాట మొదలేస్తారు.

కొమ్మల మధ్యనుంచి ఎండపొడ చురుక్కున పొడుస్తున్నా లెక్కచేయకుండా దీక్షగా సాగుతున్న పేకాట యజ్ఞవేదిక దగ్గరకు నిదానంగా నడిచొస్తాడు పుణుకుల సుబ్బాయి. కుడిచేతిలో వేడి వేడి పుణుకుల బుట్ట ఘుమాయిస్తుండగా ఎడంచేత మాసికలుపడ్డ పాతగుడ్డ నొకదాన్ని ధరించి, ఆ గుడ్డతో ఆ బుట్ట మీద అటూ ఇటూ ఆడిస్తూ ప్రత్యక్షమవుతాడు సుబ్బాయి. ఆ పాతగుడ్డ అలా గాల్లో ఆడించటంలో క్రిమి కీటకాదులను పారదోలటమే కాకుండా, పుణుకుల ఘుమ ఘుమని నలుదిక్కులకీ విస్తరింపచేసే ప్రయత్నం కూడా వుంది.

ఆ ఘుమఘుమ గాలిలో పరుగెత్తుకొచ్చి ముక్కుకు సోకటంతోటే అక్కడి జనానికందరికీ వొళ్ళు జలదరించి కడుపులో జఠరాగ్ని ఉవ్వెత్తున లేచేది.

"ఒరే సుబ్బాయ్!"

"ముందిటివ్వరా "

"నా కిచ్చెళ్ళేహే"

"ఇటు రమ్మంటుంటే" ఇలా అన్ని దిక్కుల్నించీ ఆపకుండా వస్తున్న అరుపులు, కేకలు అందుకున్న సుబ్బాయి-

"అయ్య వచ్చే"

"ఇదుగో ఇక్కడే"

"ముందు మీకే"

"ఇదుగో ఆకు"

అంటూ ఎక్కడ కక్కడ సమాధానాలు చెపుతూ, మెరుపులా తిరుగుతూ, వర్షధారల మధ్య గుర్రాన్ని నడిపే చాకచక్యంతో క్షణాలమీద అందరికీ పుణుకులు అందించేవాడు. కాని పచ్చడికి మహా లోభించేవాడు. "మరికాస్త పచ్చడెయ్యరా?" అని ఎవరైనా అంటే "ఏటిబాబూ! పుణుకులు తింటే బలంగాని పచ్చడి తింటే ఏవస్తది" అని విసుక్కుంటూ కాస్త విదిలించేవాడు. ఎంతవేగంతో పుణుకులిచ్చేవాడో అంతవేగంతో డబ్బులు వసూలుచేసేవాడు. పేక కలపనిచ్చేవాడు కాదు. ముక్క వెయ్యనిచ్చేవాడు కాదు. "ఆటలోపడి మర్చిపోతారు బాబూ" అంటూ వెకిలి నవ్వుతో వినయంగా గొంతు మీద కూర్చునేవాడు.

ఇంతలో రేవులోకి అవతలి వొడ్డునుంచి పడవొచ్చేది. రయ్యిన బాణంలాగా రేవులో కెళ్ళిపోయేవాడు సుబ్బాయి. "పుణుకులు! వేడి పుణుకులు" అంటూ దిగినవాళ్ళని చుట్టుముట్టేవాడు. సామాను సాంతం దింపుకోకుండానే పుణుకులు కొనిపించేవాడు. ఎవరైనా కొనని వాళ్ళుంటే వాళ్ళపిల్లల చుట్టూతా బుట్ట చూపిస్తూ ప్రదక్షిణాలు చేసేవాడు. పిల్లల తాకిడికి తట్టుకోలేక చచ్చినట్టు కొనేవాళ్ళు. రేవుకీ, చింతచెట్టుకీ మూడుసార్లు తిరిగేటప్పటికి బుట్ట సగం పైగా ఖాళీ అయ్యేది.

బేరం కొంచెం మందకొడిగా ఉన్నప్పుడు పేకాట ఆడుతున్నవాళ్ళ వెనక చేరి "పోలయ్యగారు! ముక్క తియ్యండి ఈ దెబ్బతో ఆటయిపోవాల" అనేవాడు. ఆ ముక్కతో ఆటయిపోయిందనుకొండి-పోలయ్య అడక్కుండానే ఆకులో పుణుకులు పెట్టి ఇచ్చి డబ్బులు వసూలు చేసేవాడు. ఆట పోయి కూర్చున్నవాళ్ళ దగ్గరికెళ్ళి వద్దురా అంటున్నా "పచ్చడి ఎక్కువేశాను తీసుకోండి.

మళ్ళీ ఆటేసేదాకా ఖాళీయేగా" అంటూ అంటగట్టేవాడు. సాయంత్రం మూడుగంటలవేళ బుట్ట ఖాళీ అయినా సుబ్బాయి అక్కణ్ణించి కదిలేవాడు కాదు. అసలు బేరం ఆ తర్వాతే. పేకాట కురుక్షేత్రంలో కాళ్ళూ, చేతులూ విరిగి, తలపగిలి అడ్డం పడిపోయిన జనం సుబ్బాయి వైపు దీనంగా చూసి "ఓ రెండు రూపాయలప్పివ్వరా?" అని ఎవరైనా అంటే "నా దగ్గరేముంటుంది బాబూ! పుణుకులమ్ముకునే వాణ్ణి" అనేవాడు సుబ్బాయి. ఎవరడిగినా ముందు ఆ వాక్యం తప్పకుండా అనగా ఆ తర్వాత సంభాషణ దాదాపు ఇలా సాగేది.

"అమ్మకంలోదివ్వరా?"

"అమ్మో? ఇదిస్తే బియ్యానికి లేవు బాబూ"

"సాయంత్రానికిస్తాలేరా"

"ఇప్పుడు మీకిస్తే రేపు మళ్ళీ సరుకేసుకు రావాలా? ధరలు మండిపోతున్నాయి"

"నీ పావలా వడ్డీ వేసుకోరా"

"వడ్డీ, అసలు, మీదగ్గర ఎక్కడకెళ్తుంది బాబూ, నా ఇబ్బందే..." అంటూ బతిమాలించుకుని అప్పులిచ్చేవాడు. పుణుకులమ్మితే ఐదురూపాయలు లాభం వస్తే రుపాయకి పావలా వడ్డీల మీద పది మిగిలేది. సాయంత్రానికి వసూళ్ళు పూర్తి చేసుకుని చీకటి పడ్డాక సారాకొట్టు దగ్గర కోచ్చేవాడు. సారా కన్నె ఓ ముద్దిచ్చి వెళ్ళిపోతే జిల్ అయిపోయి, ఆ సారా కన్నెని సొంతం కౌగిలించుకుందుకు డబ్బుల్లేక గిలగిల్లాడే సారా సరసులకి అర్ధరూపాయి వడ్డీలమీద అప్పులిచ్చేవాడు సుబ్బాయి. వసూళ్ళు కొంత పంటల్లో సాధించేవాడు. మూడేళ్ళలో చిల్లరకొట్టు పెట్టాడు సుబ్బాయి. నగలు తాకట్టు పెట్టి అప్పులు తీసుకెళ్ళినవాళ్ళు సగం మంది అప్పులు తీర్చ లేక నగలు వదిలేసుకునేవారు. అప్పుల కింద కొందరి పొలాలు జప్తయిపోగా పుణుకుల సుబ్బాయి ఇప్పుడు నలభై ఎకరాలకి, మూడు భవంతులకి అధిపతి. లక్షలమీద వడ్డీ వ్యాపారం.

ఇప్పుడతన్ని ఎవరూ సుబ్బాయి అనరు. వాళ్ళ కులం వాళ్ళు సుబ్బయ్య అంటే మిగతావారు సుబ్బారావుగారు అంటారు. మనవలు, మనవరాళ్ళతో ఘనంగా బతుకుతున్న సుబ్బాయి ఎవర్నీ నమ్మడు. తెల్లవారుజామునే లేచి తలుపు వేసుకొని రహస్యంగా ఓ గంటసేపు ప్రార్ధన చేస్తాడు. 'నా ప్రార్ధనే నా లక్ష్మి' అంటాడు అందరితో.

పట్నం కాలేజీలో చదువుకుంటున్న సుబ్బాయి మనవడు, తండ్రి తాతలు పెట్టిన బుచ్చయ్య అనే పేరును హేమంత కుమార్ గా మార్చుకుని సెలవలకి ఇంటికొచ్చాడు. తాతగారి ప్రార్ధన రహస్యం, లక్ష్మి కీలకం కనుక్కుందామని కాపేసి ఓ రోజు తలుపు సందుల్లోంచి బైనాక్యులర్స్ పెట్టి చూశాడు. లక్ష్మి రహస్యం తెలిసిపోయింది.

సుబ్బారావుగారు అలనాడు పుణుకుల బుట్టమీద ఆడించిన మాసికల గుడ్డల్ని పూజిస్తున్నాడు.




# మా కాంతం

కీ.శే. శ్రీ మునిమాణిక్యం నరసింహారావు

మా కాంతం అంత పొడగరీ కాదు, పొట్టీ కాదు. పెద్ద రూపసి కాదు. కానీ ఓ మోస్తరు అందగత్తే, ఆమె శరీరచ్ఛాయ బంగారు పసిమిగాదు చామన చాయ, నవ్వు మొగము. చక్కని నేత్రాలు, ఆమె కన్నులలో దివ్యజ్యోతి కనబడుతూ ఉండేది.

మా కాంతానికి నాకు బహు చిన్నతనంలో వివాహం అయింది. చిన్నదై ఉన్నప్పుడు మా ఆవిడ నాకేమంత అందమైన మనిషిలాగ కనిపించేదికాదు. అప్పుడప్పుడు నేను అత్తవారింటికి వెడుతూ ఉండేవాడిని. అట్లాంటప్పుడు ఆమెను చూస్తూ ఉండేవాడిని, ఒక్కొక్కప్పుడు ఫరవాలేదు మా కాంతం సుమారైన అందగత్తే అని అనుకునేవాడిని. చూస్తూ చూస్తూ ఉండగానే, ఆ పిల్ల ఓణీలు వేయటం సాగించింది. నేనూ లాగులు వదిలేసి పంచెలు కట్టడం ప్రారంభించాను.




ఓ సంవత్సరాది పండగకు నేను అత్తవారింటికెళ్ళాను. సాధారణంగా జుట్టు విరబోసుకుని వీధిలో ఎగిరే పిల్ల నాకు ఆనాడు కనిపించలేదు. నేను హాల్లో కూర్చుని ఇటూ అటూ చూసాను. ఎక్కడా ఆ పిల్లజాడ కనిపించలేదు. మా బావమరిది అప్పటికి ఏడేండ్లపసివాడు, వాడిని పిలిచి రహస్యంగా అడిగాను. "మీ చిన్న అక్కయ్య ఎక్కడుందిరా?" అని. వాడు నాకేమీ జవాబు చెప్పకుండా లోపలికి పరుగెత్తి "అమ్మా చిన్న అక్కయ్య ఎక్కడుందే?" అని వాడు అమ్మను అడిగాడు. ఆవిడగారు "ఎందుకురా నాయనా" అంది. "బావ అడుగుతున్నా" డని చెప్పేశాడు. అప్పటికింకా కార్యం కాలేదు. ఈ మాట విని మా అత్తగారు నవ్వింది. మా మరదలు బయటకొచ్చి నన్ను జూచి, అవ్వ! ఏమిటి బావా అది? అక్కయ్యతో ఏం పని నీకు?" అని విరగబడి నవ్వింది. నాకు చాలా సిగ్గేసింది. నేను గోడవేపు ముఖంపెట్టి మంచం మీద పడుకొని నిద్ర పోతున్నట్లు నటించాను. మా మరదలు పోయి ఇంటి పక్కనున్న అరడజను పిల్లలను లాక్కొచ్చి నన్ను చూపటానికి వాళ్ళంతా లోపల చేరారు. ఏవో గుసగుస లాడుకొన్నారు. నవ్వుకొన్నారు. ఆ తరువాత ఒక్కక్కరే వచ్చి నన్ను జూచి కడుపు చెక్కలయ్యేలాగున నవ్వుకొని వెళ్ళిపోయారు. వీళ్ళు ఎంత నవ్వినా నాకు మట్టుకు మా కాంతాన్ని చూడాలన్న కోరిక పోలేదు. అప్పటికి రెండేళ్ళక్రింద చూశాను ఆ పిల్లను, ఇప్పుడెట్లాఉందో; పెద్దమనిషి అయిన తరువాత పిల్లలు ఇట్లే ఎదుగుతారుట; ఈ అమ్మాయి ఎంత ఎదిగిందో బహుశః చీరలు కడుతూ ఉండవచ్చు; అని అనుకొంటూ అక్కడే పడుకొన్నాను. నవ్వులు ఆగిపోయినాయి. ఎక్కడవాళ్ళు అక్కడ సర్దుకొన్నారు. సాయత్రం నాల్గుగంటలైంది. కాస్త చల్లబడ్డది. లేచి ఊళ్ళోకిపోయి గుక్కెడుకాఫీ తాగివద్దామా అని అనుకుంటూ కళ్ళు మూసుకుని పడుకొనిఉన్నాను. ఇంతలో గాజుల గలగలలూ, క్రొత్త చీర రెపరెపలూ వినిపించినై, దానితోపాటు మగువ పొలపు దెలుపునొక మారుతం కూడా సోకింది పారిజాత కుసుమ పరిమళ భరితమైనది. అయితే ఎవరో కొత్త ఆవిడ వస్తున్నది కాబోలు నన్ను చూసి నవ్విపోవటానికి అనుకున్నాను. అందుకని కళ్ళు గట్టిగా మూసుకున్నాను బాగా నిద్రలో ఉన్నవాడిలాగ. ఆ వచ్చిన ఆవిడ ఎవ్వరో గాని అందరిలాగ ఒక నవ్వు నవ్వి పోలేదు. అసలు నవ్వలేదు. అక్కడే నుంచుని ఉన్నట్టు నాకు అనుమానం కలిగింది. కొద్దిగా కళ్ళు తెరచి చూశాను. ఎవరో పదహారు ఏండ్ల పిల్ల. ఆవిడ ఏదో వస్తువు కోసం ఆ హాల్లో వెదుకుతున్నట్లు నా ఊహకు తోచింది. బాగా కళ్ళు తెరిచి చూడటానికి బిడియం. ఎవరైతే మనకెందుకని కళ్ళు మూసుకునే వయస్సు కాదు నాది. ఇంతలో ఆ అమ్మాయి నా మంచం వైపుకే నడవటం నేను చూశాను. ఎందుకో గుండె దడదడ కొట్టుకొన్నది. ఏదో ఆనందం కూడా ఉంది.

దాని తరువాత జరిగిన సంగతులను బట్టి తెలుసుకున్న విషయం ఏమిటా అంటే ఆమె సాదు(కాటుక) భరిణకోసం వచ్చిందట. ఆ భరిణ నా మంచానికి ఇటువైపున ఒక చిన్న బల్లపైన ఉన్నది. దాన్ని తీసుకోవాలెనంటే నాపైగా వంగి తీసుకోవాలె. ఆ

పిల్ల ఒక క్షణం ఆలోచించి, అటూ ఇటూ చూచి ఎవ్వరూ లేరని నిశ్చయించుకొని చటుక్కున నా పైన వంగి ఆ భరిణ అందుకో బోయింది. ధైర్యంగా బాగా కళ్ళు విప్పి చూశాను. మా కాంతమే. పొడుగు ఎదిగింది. వళ్ళు చేసింది. చాయ వచ్చింది. రెండేళ్ళలో అంత మార్పు ఎల్లాగ వచ్చిందో నేను ఊహించుకోలేకపోయినా పూత కొచ్చిన మామిడిగున్నలాగ తయారైంది. నునుపైన రేకులు దట్టంగా బిగువుగా ఒక దానిని ఒకటి అంటి పెట్టుకొని ఉన్న మొగ లి పొత్తిలాగుంది ఆమె శరీరం, స్త్రీ స్పర్శ తగలటం నాకు అదే మొద టిసారి, చంద్రదర్శనానికి మహోదధి పొంగినట్టు నా హృదయం పొం గింది. ఆమె తెల్లని మొగంపై ఒక చిరునవ్వు కనపడ్డది. క్షీరసా గరంలో చంద్రుడు ఉదయించినట్లు అయింది. ఆమె నా వంక చూ చింది. వ్యాకరణానికాతీతమైన ఆమె కన్నులలోని భాష నాకు అర్థమైంది. అప్రయత్నంగా నేను చేతులు చాచాను. నా ఆలింగ నంలోకి ఆమె మెల్లగా జారింది. నేను మరింత గట్టిగా ఆమెను నా హృదయానికి హత్తుకున్నాను. ఆమె సిగ్గుపడి నవ్వి ముక్కుపైన వేలు వేసుకొని 'తప్పు' అన్నది. నేను చేసింది చాలా తప్పు పన ట! ఎవరైనా చూస్తే ఏదో అంటారట !!

ఎవరేమన్నా సరే, ఆమెను వదలాలని నాకు బుద్ధి పుట్టలేదు. మరింత గాఢంగా కౌగిలించుకున్నాను.

ఇంతలో ఎవరో వస్తున్నట్లు అలికిడి అయింది. అయినా నేను అల్లాగే ఆమెను వదలకుండా ఉండటం జూచి, ఆ పిల్ల చటు క్కున నా చెంప మీద మృదువుగా కొట్టింది. నేను వదిలేశాను. ఆ అమ్మాయి తుర్రున పారిపోయింది.

నా జీవితంలో అది దివ్యదినము. నావళ్ళు అంతా పుల కరించింది. ఆ పులకలు నా జీవితం అంతా అల్లాగే ఉండిపోతయ్యి అనుకున్నాను.

ఆ తరువాత కొద్ది రోజులకే ఆమె సతీత్వం స్వీకరించింది. మేము సంపూర్ణమైన అర్థంలో భార్యాభర్తలము అయినాము.

ఒక వెన్నెల రాత్రి ఆమె మా ఇంటికి రాణి అయింది. ఆ రోజు రాత్రి తెల్లని చీర కట్టుకుని తెల్లని మల్లెపూలు జెడలో పెట్టు కొని, దొడ్లో ఆ వెన్నెలలో తిరుగుతూ ఉంటే జ్యోత్స్నాతరంగాలపై పుణ్యలోకాల నుంచి దిగివచ్చిన ఒక అప్సరః కన్నెవలె కనపడ్డది. కాలం గడిచినకొద్దీ మా ఇద్దరి మధ్యా ఉన్న పరిచయం స్నేహం గానూ, స్నేహం స్నిగ్ధమైన ప్రేమగానూ మారేకొద్దీ కాంతంలో దాగి వున్న కొంత విచిత్ర ప్రకృతి బైట పడసాగింది. మొదటి రోజుల్లో కొత్త వల్లా, సిగ్గువల్ల ఆమె విస్తారం మాట్లాడేది కాదు. పాతబడ్డ తరువా త ఆమె సంభాషణ కొత్త మెరుగులు పెట్టుకొంది. కొత్త అందాలు తెచ్చుకొంది.

ఆమె సౌదర్యాన్ని, ఆమె శరీరంలోఉండే అందమైన వంపు లను, రేఖలను, కోమలత్వాన్ని చూచి ఆనందించే వాడిని, నేను మొదటి రోజులలో. తరువాత, వాటికంటే ఆమె చీత్కారాలలోనూ, చీదరింపులలోనూ, సాధింపులలోనూ ఉన్న, ఉక్తి వైచిత్రియం, చ మత్కారం, మాధుర్యం, నన్ను ఆకర్షించినవి.

నేను తల దువ్వుకుంటున్నాను. నా జుట్టు బిరుసు, అణి గిపడి ఉండదు. అందుకని దువ్వెనతో చాలాసేపు దువ్వు తున్నాను. ఆ సమయంలో కాంతం నన్ను జూచి నవ్వింది. నేనేదో షోకు చేసుకుంటున్నానని ఆమె అనుకొంది. "ఎందుకు నవ్వు తున్నావు?" అని అడిగాను. కాంతం నవ్వు ఆపుకొని "అబ్బే, ఏం లేదు. ఎంతసేపు దువ్వినా ఉన్న అందం కంటే కొత్తది రాదు కదా" అని నవ్వుతున్నా నన్నది. నేనన్నానూ "అదికాదు కాంతం, ఆ జుట్టుకు నీ గుణమే అబ్బింది. ఎంత దువ్వినా లొంగ డంలేదు" అన్నాను. "లొంగకేం జేస్తుందండి" అంటూ ఆవిడ వచ్చి, కాస్త చెయ్యి తడిచేసుకొని, రుద్ది పాపల దీసి చక్కగా దువ్వింది. అప్పుడు మళ్ళీ అన్నది "చూశారా, లొంగ తీసుకొనే విధం తెలియక పోతే సరి" అని. నిజానికి లొంగతీసుకొనే విధం ఆవిడకు తెలిసినంత బాగా నాకు ఎప్పుడూ తెలియలేదు. నేను అప్పటికి ఇప్పటికి అంతే.

లొంగతీయడం అంటే జ్ఞాపకం వచ్చింది. మేము భీమ వరంలో ఉండగా మాకు పోట్లావు ఉండేది. పాలు తీయడానికి దాని దగ్గర కెడితే అది బుసలు కొడుతూ పొడవ వచ్చేది. దాన్ని ఎల్లాగయినా మచ్చిక చేసుకోవాలెనని మా ఆవిడ నానా అవస్థలూ పడుతూ ఉండేది. ఆవిడ దాని దగ్గరకు వెళ్ళినప్పుడల్లా నేను ప్రాణాలు బిగబట్టుకొని కూర్చునేవాడిని. అది ఆవిడను ఎక్కడ కుమ్మేస్తుందో నన్న భయంతో.

మా ఆవిడ ఎంత ప్రయత్నించినా అది ఎన్నాళ్ళకూ స్వాధీనం కాకపోవటం చూచి చివరకు నేనన్నానూ, "కాంతం! ఈ

పోట్లగొడ్డును పెట్టుకొని మనం ఎన్నాళ్ళు కాపురం చేయగలం? దీన్ని అమ్మేద్దాము".

"అవ్వ అదేమిటండీ అల్లా అంటారూ? పాడి గొడ్డును అమ్ముకొంటారుటండి పోట్లదైతే మటుకూ. ఆ మాటకొస్తే నేను మి మ్ములను పెట్టుకు కాపురం చెయ్యటం లేదా?" అన్నది మా కాంతం.

నన్ను పోట్లగొడ్డుతో పోల్చినందుకు కష్టపేసి నేనన్నానూ "అయితే కాంతం నేనూ పోట్లగొడ్డునే అంటావా ?"

కాంతం ముసిముసి నవ్వులు నవ్వుతూ అన్నది "కాకేమండి మీరు మటుకు మొదటి రోజుల్లో ఒక్క తీరాన స్వాధీ నమైనారా ? ఇంతకంటె ఎక్కువగానే బుసలు కొట్టారు. ఓపిక పడి తే ఎంత పోట్లగొడ్డు అయినా లొంగుతుంది. ఓపిక ఉండాలట ! అది ఆవిడ అనే మాట.

ఇంకో సందర్భంలో కూడా ఇల్లాగే ఓపిక ఉండాలని చెప్పిం ది. ఏమిటా అంటే ఒక రోజు నేను నా ఫౌంటెన్ పెన్ కనపడక, వెతుక్కొని విసిగి చివరకు అడిగాను, "ఏమే కాంతం నా పెన్ ఏమైనా చూచావా ?" అని.

"మీ వస్తువులు ఏవి ఎక్కడ పెట్టుకుంటారో నాకే ఏం తెలుస్తాయండి ? అయినా మీ పెన్ తో నాకేం పని?

నామటుకు నేను అరగంట నుంచి వెతుక్కుంటున్నాను అట్లకాడ కోసం. ఏం జేసేది చెప్పండి. వెతగ్గా వెతగ్గా ఇప్పటికి దొరికింది. మీరూ వెతుక్కోండి ఓపిగ్గా" అని హితవు చెప్పింది.

నవ్వుతూ అన్నమాటలే అయినా ఎంత నిగూఢమైన సత్యం ఉంది ఆమె మాటల్లో! జీవితంలో ఓపిక ఉండాలట! ఓపిక ఉంటేనే పోట్లగొడ్డూ లొంగుతై, పోయిన వస్తువులూ దొరుకుతై. రామాయణంలో ఇంతకంటే గొప్ప సత్యాన్ని చెప్పలేదు వాల్మీకి! సీత పద్దానుగేండ్లు వనవాసం చేసింది. జీవితం జీవితం అంతా ఓపిక పట్టింది. మా ఆవిడా ఆమాటే చెప్పింది ఓపిక ఉండాలని.

***

నేనొక సందర్భంలో అన్నానూ, నా కథలు మెచ్చుకోని వ్యక్తులతో నేను సాధారణంగా స్నేహం చెయ్యను. కాని ఇద్దరు న్నారు. వాళ్ళు నా కథలు ఎప్పుడూ మెచ్చుకోరు అయినా నేను వాళ్ళను ఎక్కువగా గౌరవిస్తాను అని! అందులో ఒకరు విశ్వనాథ సత్యనారాయణగారు, రెండవది నా భార్య! ఆ మాట సత్యం. ఆవిడ నా కథలు బాగున్నాయని ఎప్పుడూ అనలేదు. నాకు ప్రపంచంలో ఉన్నతస్థానము, గౌరవమూవస్తుందనే నమ్మకం ఆవిడకు ఎప్పు డూ లేదు. కాని నేను మటుకు ఏవో ఆశలు పెట్టుకునేవాడిని. ఎవరైనా ఏ సభకన్నా పిలిస్తే తప్పక వెళ్లేవాడ్ని నేను ఖర్చులు పెట్టుకొని. నేను పిచ్చితనం పడుతున్నానని, ఇల్లా ఉపన్యాసాలు ఇచ్చినంత మాత్రాన పేరు ప్రతిష్ఠలు వస్తాయన్న మాట భ్రమ అని ఆవిడ అంటూ ఉండేది.

ఆంగ్ల సాంప్రదాయం ప్రకారం ఏప్రిల్ మొదటి తారీఖు ఆల్ ఫూల్స్ డే. ఆరోజున పెద్దా, చిన్నా అనే భేదం లేకుండా ఒకరి ఒకరు హాస్యం ఆడుకోవచ్చు. నేను ఒకరి మీదకు వెళ్ళటం ఎందు కు? మా కాంతాన్నే హాస్యం పట్టిద్దామని అన్నాను "కాంతం నీవు పుట్టింది ఏప్రిల్ ఫస్టుగా, ఇవ్వాళ నీ పుట్టినరోజు పండుగ కామా లు"

ఏప్రిల్ ఫస్టున పుట్టిన వాళ్ళంతా ఫూల్స్ కాంతం కూడా ఫూల్ అవుతుంది. ఇల్లాగ ఒక చిన్న విసురు విసిరాను. ఆమెకు అర్థమై నా సరసాన్ని గ్రహిస్తుంది అన్న నమ్మకంతోనే.

ఆమె చిన్నతనంలో కొన్నాళ్ళు స్కూలులో చదువుకొన్నది. అందుకని ఇట్టే గ్రహించి నవ్వింది. ఆ తరువాత అన్నది, "నేను ఏ రోజున పుట్టానో నాకు మటుకు జ్ఞాపకం లేదు. కానీ మీ కథలు విన్నవాళ్ళంతా ఏమమ్మా నీవు ఏప్రిల్ ఫస్టున పుట్టావా? అంతే అయి ఉంటుంది. లేకపోతే అల్లాంటి పిచ్చి కథల ను వ్రాసే ఆయనను చూస్తూ చూస్తూ ఎందుకు పెండ్లి చేసుకు న్నావ్! చేసుకున్నావ్ ఎందుకు కాపరం జేస్తావ్!" అంటున్నా రండీ!" అని విరగబడి నవ్వింది.

అల్లాంటి కథలను వ్రాసే ఫూల్ తో కాపరం చేస్తున్నావు కాబట్టి, నీవు అంతకాకపోయినా ఏప్రిల్ ఫస్టున ఫూల్స్ అయిఉం డాలని వాళ్ళు అన్నారన్నమాట. పోనీ ఇద్దరం ఫూల్స్ మైనాము తగాదా లేకుండా, సరసానికి అన్నదేమాట. కాని నిజానికి ఆవిడ అభిప్రాయం కూడా అంతే నా కథల గురించి. అట్లాంటప్పుడు నేను ఉన్నతస్థితికి వస్తానని ఆమెకు నమ్మకం ఎల్లాఉంటుంది, ఆ మాటే అన్నది చమత్కారంగా ఒకసారి. అదేమిటి అంటే గుడివాడలో ఒక సారి ఓ పెద్ద కవికి సన్మానం జరిగింది. ఆ సందర్భంలో జరిగే

పండగ సభకు నన్ను కూడా ఆహ్వానం చేశారు. మా కాంతాన్ని పిలిచి "నేను కాస్త గుడివాడ దాకా వెళ్లివస్తాను" అన్నాను.

"ఇప్పటినుంచీ వెళ్ళకపోతేనేం?"

"అక్కడ కవిగారిని ఏనుగ ఎక్కిస్తారు"

"అయితే మీరెందుకూ వెళ్ళటం?"

"ఉత్సవం చూస్తాను"

"మిమ్ములనుకూడా దేనిపైనన్నా ఎక్కిస్తారా ?"

ఇల్లా వెటకారంగా అన్నది. ఆయనకు ఇంత పెద్ద గౌరవం హఠాత్తుగా రాలేదు. అనేక సభల కెళ్ళి చిన్న చిన్న గౌరవాలను పొంది చివరకి ఈ గొప్ప గౌరవాన్ని పొందుతున్నాడన్న ఉద్దేశంతో నేను అన్నాను "అది కాదే పిచ్చిదానా, ఆయన ఇదివరలో ఎన్నో ఎక్కి ఎక్కి చివరకి ఏనుగ ఎక్కుతున్నాడు. నేను ఇప్పుడిప్పుడే ప్రారంభిస్తున్నాను. కొన్నాళ్లపాటు ఇల్లాగ అయినా తరువాత,నేనూ తప్పకుండా ఏనుగెక్కుతాను" అని ఆవిడకు ధైర్యం చెప్పాను.

గుడివాడ వెళ్ళాను. సభలో నేనుకూడా కాసేపు మాట్లాడాను. ఆరాత్రికే ఇంటికి వచ్చేశాను. భోజనాలు అయిన తరువాత మాట్లాడుకోవటంలో ఈ ప్రసంగం వచ్చింది. గుడివాడ సభను గురించి కబుర్లు చెపుతున్నాను ఇల్లా అన్నాను.

"నీవు చెప్పిన మాట నిజం అయిందే కాంతం; అక్కడ నన్ను మొదట్లో ఎవ్వరూ గౌరవించలేదు. చివరకు ఎవరో వచ్చి మీరూ మాట్లాడండి అని బలవంతపెడితే మాట్లాడాను."

"వాడెవరో మీ దగ్గర చదువుకున్న విద్యార్థి అయిఉంటాడు."

"కావచ్చు" అని నవ్వాను. నిజంకూడా అదే. ఒక్కక్కప్పుడు ఆవిడ చూచినట్లు చెప్పేస్తుంది ఎక్కడో జరిగిన విషయాలను గురించి."అయితే మిమ్ములను చూచి, వాళ్ళు ఆహ్వానించి కుర్చీ ఇవ్వలేదండీ?"

"ఇవ్వలేదు. చాలామందిమి అల్లాగే ఎక్కడ బడితే అక్కడ నుంచున్నాము సభావేదికకు దూరంగా."

"ఆయన చెప్పినదంతా వినబడ్డదా మరి?"

"మొదట్లో వినబడకపోతే దగ్గరలో ఉన్న ఒకగోడ ఎక్కి కూర్చుని విన్నాను"

కాంతం ఈ మాటమీద నవ్వి, "ఇంకేం ఏదో ఒకటి ఎక్కారు. ఇహ ముందు మీకు ఇంకా, ఇంకా ఉన్నత స్థానాలు లభిస్తాయి లెండి" అంది వెటకారంగా. ఆవిడ అన్నమాట అక్షరాలా నిజమే అయింది. ప్రజలు నా కథలను మెచ్చి నన్నే దేనిపైన ఎక్కించలేదు.

ఆవిడన్నట్లు మొన్న పాలకొల్లులో గోపురం నేనే ఎక్కాను. ఆ విధంగా ఉన్నతస్థానం లభించింది. నా కథలు పిచ్చికథలుగానే ఉండిపోయినాయి ప్రజల దృష్టిలో.



# లెక్కల పరీక్ష

**శ్రీ ఫణి కుమార్ డొక్కా, అట్లాంటా**

అయిదింటికల్లా బడి వదిలితే, సినిమా హాళ్ళూ, బజారూ చూసుకుంటూ ఇంటికొచ్చేసరికి ఆరు. ఆడుకుందుకు ఇలా వెళ్తామో లేదో, అప్పుడే చీకటి పడిపోతుంది. స్కూల్లో కూడా ఆటల పీరీడు వుంటుంది కానీ, అక్కడ మేష్టార్లతో ఆడడం ఏం బావుండదు. ఇప్పుడూ ... చాకలిబాన ఆడామనుకోండి. మరి లెఖ్ఖ ప్రకారం, మనకి దొరికిన వాళ్ళని దొరికినట్టు రుమాలు పెట్టి నడ్డిమీద వుతికెయ్యాలి కదా? నాకేమో లెఖ్ఖల మేష్టారు దొరికితే సుభ్భరంగా పరిగెత్తించి, బాగా బాదెయ్యాలని అనిపించేది. బాదడం అంటే వుత్తుత్తినే బాదడమే అనుకోండీ.కానీ, అసలే ఆయనకీ మనకీ మాటల్లేవు. దానికితోడు, ఇలా కొట్టేస్తే, రేప్పొద్దున్న, అమ్మ లంచి కారేజీ పట్టుకొచ్చినప్పుడు "మీ రొండో వాడికి ఆటలమీద వున్న శ్రద్ధ లెఖ్ఖలమీద లేదండి. మీరు కూడా ఇంట్లో కాస్త కొట్టి, కూచోపెట్టి చెప్పాలండి" అనేస్తారు. పా...పం, అమ్మకి మాత్రం చేతులు నొప్పెట్టవూ? అందుకనీ, యే శ్రీలక్ష్మి వాళ్ళింటికో, రాధికా వాళ్ళింటికో వెళ్ళి, ఆడుకుని వచ్చేవాడిని. వచ్చి, కాళ్ళూ చేతులూ కడిగేసు కుని, అన్నయ్యతో భోయనానికి రెడీ అయిపోయేవాణ్ణి.




"ఏవండీ! చిన్న రాజాగారూ, మనకి ఇవాళ స్కూల్లో హోమ్వర్కు ఏమీ ఇవ్వలేదాండీ? "అదిగేది అమ్మ."ఇచ్చారూ కానీ" అనే వాణ్ణి నేను కంచంకేసి చూస్తూ. "ఆ వేషాలేవీ కుదరవు.ఇవాళ హోమ్వర్కు చేస్తేనే తిండి" అనేది. "అదికాదేమరి ఇవాళేమో మావిడికాయ పప్పు కదా, అందుకనీ గబగబా తినేసి, అప్పుడూ ... హోమ్వర్కు " అనేవాణ్ణి. ఇంతలో నాన్నగారొచ్చిపోస్లేవే, తిన్నాకా చేస్తాడు, సరేనా?అనేవారు. "మీరిలాగే తగలెయ్యండి వాణ్ణి.. రేప్పొద్దున్న భాస్కర్రావు కొట్లో పొట్లాలు కట్టుకుందుక్కూడా పనికిరాడు. ఏం? తోటివాడు చదువుకోటల్లేదా, బుధ్ధిగా? " అంటూ కాసేపు పాఠం చెప్పేసేది. ఈ సందడిలో నేను పప్పూ అన్నం సగంలో వుండేవాణ్ణి. " పోనీలే..తిన్నాకా చేస్తాడు " అనుకుంటూ చక్కగా భోజనం పెట్టేసేది అమ్మ. నేను ఎప్పటిలాగే, మజ్జిగా అన్నం తింటూండగానే నిద్ర పోవడం, నాన్నగారు చెయ్యికడిగేసి, ఎత్తుకుని, మంచం మీద పడుకోపెట్టేయటం. " వుత్తదీ, దొంగ నిద్ర. హోమ్వర్కు చెయ్యాలనీ...నేవస్తున్నా వుండు, వంటిల్లు కడిగేసి" అమ్మ మాటలు వినిపిస్తూనే వుండేవి. కానీ వంటిల్లు కడిగి, సద్ది, అమ్మ వచ్చేసరికి నేను నిజంగానే నిద్రపోయేవాణ్ణి.

హోమ్వర్కు చెయ్యడం కష్టం కాదుగానీ.. అదేవిటో హోమ్వర్కంటే అన్నీ లెఖ్ఖలే వుంటాయి. మిగితా మేష్టార్లు అంతలేసి హోమ్వర్కులు యివ్వరు. తెలుగు మేష్టారు చక్కగా పాడుతూ చెప్పేస్తారు పజ్జాలు. మనం కూడా చక్కగా అష్టమి రోహిణీ ... పొద్దుట అని పాడేసుకుంటే అదే వచ్చేస్తుంది కిష్ణశెతకమైనా, బాలరామాయణమైనా...యింగ్లీషు మేష్టారు అచ్చుపుస్తకంలోనే ఆన్సర్ల న్నీ టిక్కులుపెట్టి ఇచ్చేస్తారు. అవి బట్టీ పట్టేయడమే. వచ్చిన చిక్కల్లా లెఖ్ఖల మేష్టారితోటే. క్లాసులో మూడో నాలుగో లెఖ్ఖలు చెప్పేసీ ..."మిగిలిన ఇరవైరెండూ, ఇంట్లో చేసుకురండర్రా" అంటారు. ఇంట్లో చేసుకోడానికి అవేమైనా కాయితం పడవలా?లెఖ్ఖంతా అర్ధమైనట్లే వుంటుంది, కానీ చెయ్యడం మొదలెడితే, సగం తరవాత యింక రాదు. పాపం. అన్నకి వచ్చును కాబట్టి సరిపోయిందిగానీ, లేకపోతే, నా హోమ్వర్కు పుస్తకం నిండా, నా రాత తక్కువా, మేష్టారి రాత ఎక్కువా వుండదూ?

అయినా చిన్నప్పటి లెఖ్ఖలే నయం. చక్కగా "గోపాలుని వద్ద నాలుగు ఎర్ర గోళీలు కలవు. వాటిలో రెండు గోళీలు గోవిందునకు యిచ్చినచో, గోపాలునివద్ద ఎన్ని గోళీలు మిగులును?" అని వుండేది. మరి మనకి బండ గుర్తులు కూడా వుండేవి. " మొత్తం" అనగా కలపడం, "మిగలడం" అనగా తీసేయడం. కాబట్టి ఠకీమని చెప్పేసేవాణ్ణి. ఇప్పుడు అల్లా కాదు కదా. ఏవేవో బోల్డు అంకెలూ గట్రా ఇచ్చేసి చివర్లో ..." గరిష్ట సామాన్య భాజకము తెలుపునది" అని వుంటుంది. అసలు ఆపేరు వింటే నాకు వశిష్టముని ఆశ్రమము అని వినిపిస్తుంది. ఇంక లెఖ్ఖెలా అర్ధమవుతుంది?

అలాగే ఇంకో లెఖ్ఖ. "పదివేల రూపాయలు అసలు మొత్తం అప్పు తీసుకు న్నచో, యేడాదికి పది శాతం సాధారణ వడ్డీ చొప్పున, అయిదేళ్ళ తరవాత ఎంత చెల్లించవలెను..." అని వుంటుంది. అసలు యీ అప్పెందుకు తీసుకుంటారో మన ప్రాణానికి. పోనీ, మొత్తం అని వుంది కదా, కలిపేద్దాం అనుకుంటే కొన్ని అంకెలూ, కొన్నేమో శాతాలూ కుదిరేది కాదు. దాంతో కోపం వచ్చి, వాడిచ్చిన అంకెలకి ఇంకో రెండు అంకెలు కలిపి కూడేసి, చివర్లో మళ్ళీ నాలుగు పెట్టి గుణించేసి, ఆన్సరు వేసేసేవాణ్ణి. అదేవిటో! ఒఖ్ఖసారి కూడా ఆ ఆన్సరు కరక్టయ్యేదికాదు.

ఈ లెఖ్ఖలన్నీ ఒక ఎత్తు. ఇంకోరకం లెఖ్ఖవుండేది. దాన్ని చూస్తేనే వళ్ళు మండేది "ఫలానా పనిని, ఇద్దరు మనుషులు, నాలుగు రోజుల్లో చేస్తే, అదేపనిని, ఎనమండుగురు, ఎన్నిరోజుల్లో చేస్తారూ.?" అనుకుంటూ. ఆ లెఖ్ఖ ఇచ్చినవాడికి యేవయినా బుర్రా బుద్ధీ వున్నాయా? అనిపిస్తుంది నాకు. పని చెయ్యడం చెయ్యకపోవడం అనేది వాళ్ళ వాళ్ళ యిష్టాన్ని బట్టి వుంటుంది. ఇష్టమైతే చేస్తారు, లేకపోతే లేదు. వుదాహరణకి, హోమ్‌వర్కు వుందనుకోండి, దాన్ని అన్న అయిదు నిమిషాల్లో చేసేస్తాడు. అదే నేనైతే? గంటలో చెయ్యచ్చు, అయిదు గంటల్లో చెయ్యచ్చు, అస్స లు చెయ్యకపోవచ్చు. మరి ఇలాంటి పిచ్చిలెఖ్ఖలిస్తే కోపం రాదూ? వచ్చేది.

అందుకే త్రైమాసిక పరీక్షల్లో నా యిష్టం వచ్చినట్టు ఆన్స ర్లు రాసేసి, వేసేసి వచ్చేసేవాణ్ణి. ఓసారి, "ఫలానా ఘనపరిమాణం గల నీటితొట్టెకుగల రంధ్రము ద్వారా,ఫలానా వేగంతో నీరు బయట కు పోవుచున్నది.ఆ తొట్టె నిండవలెనన్నచో, పంపులోని నీటి వేగము ఎంత వుండవలెను? ఏమిచేయవలెను? " అన్న ప్రశ్నకి "ముందుగా రంధ్రము మూసివేయవలెను " అని రాసి వచ్చేశాను. ఆ మర్నాడు లెఖ్ఖల మేష్టారు అమ్మని పిలిచి, " అమ్మా ... ఇలాగై తే మీవాడో, నేనో ఎవరో ఒకరం స్కూలుమానేయాల్సి వుంటుంది" అని చెప్పేయడంతో, నాపని ఇంకా కష్టమైపోయింది.

అప్పట్నించీ ప్రతీ లెఖ్ఖల పరీక్ష ముందూ, తరవాతా మా యింట్లో వో పెద్దకురుక్షేత్రం. వీధి...వీధంతకీ తెలిసిపోయేది, నాకు లెఖ్ఖల పరీక్షని. పునశ్చరణ అభ్యాసాలూ, పువ్వుగుర్తున్న లెఖ్ఖ లూ, మళ్ళీ మళ్ళీ చేయించేది.పరీక్ష పేపరుమీద ఆన్సర్లు వేసుకుని రమ్మనేది అమ్మ. కొన్ని లెఖ్ఖలు వచ్చేవి. వాటికి ఆన్సర్లు వేసుకుని వచ్చేవాణ్ణి. కానీ, సగానికి పైగా లెఖ్ఖలకి యే ఆన్సర్లు వెయ్యనూ? అందుకే ఇంటికొచ్చాకా పే..ద్ద రేవు. చేసిన లెఖ్ఖల్లో కూడా మూడో, నాలుగో తప్పని, అన్న చూడంగానే చెప్పేసేవాడు. మళ్ళీ ఇంకో చిన్న రేవు. ఇలా కాదని వోయేడాది వార్షిక పరీక్షలకి వో వుపాయం కనిపెట్టా. పరీక్ష రాసేసి, ఇంటికొచ్చేసే ముందు, బల్లమీంచి ప్రకాష్‌గాడి అట్ట తీసుకుని, వాడు ప్రశ్నపత్రంలో రాసు కున్న ఆన్సర్లన్నీ గబాగబా హడావిడిగా యెక్కించేసుకుని, యింటికొచ్చేసా. ప్రకాష్ గాడు లెఖ్ఖల్లో యెప్పుడూ ఫష్టు కాబట్టి, మనకి దెబ్బలు తప్పాయి అనుకుంటూ యింటికొచ్చి, స్టైలుగా అన్న దగ్గిరికెళ్ళి " యిదిగో యివాళ్టి పేపరు, అన్నీ సరిగా వున్నా యో లేదో చూసుకో" అని పేపరు విసిరేసి, కాళ్ళు కడిగేసుకుని, ఆఖరి పరీక్ష కూడా అయిపోయింది కదా..అని ఎగురుకుంటూ ... ఆటలకెళ్ళిపోయా.

రాత్రి యింటికొచ్చేసరికి, గుమ్మంలోనే అమ్మ, వెనకాతలే అన్న. ఏమైందో తెలిసేలోపు పెద్ద దరువు. సమాధానాలన్నీ తప్పు ట. ఈ సారి పరీక్ష గుడ్డెక్కటం ఖాయం అని అమ్మ చెప్పేసింది. సరే సెలవలు అయిపోయాయి. నేను పాసు కూడా అయిపోయాను. నాకు తెలుసు, నేను కనీసం కొన్ని లెఖ్ఖలైనా సరిగా చేసానని. కానీ, ప్రకాష్ గాడి అట్టా, బాషా గాడి అట్టా అచ్చం వొకేలా వుంటా యని నాకేంతెలుసూ? బాషాగాడింకా " వొరేయ్! మొత్తం అంటే కూడాలా?, తీసేయాలా? " అని, నన్నే అడిగేరకం. అదీ సంగతి !

అలా దినదిన గండం ... నూరేళ్ళాయుష్షులా ఏదో నెట్టు కొచ్చేశాను. ఫదోక్లాసులోకెళ్ళాకా, యింక యింట్లో "రేవులు" తగ్గిపో వడంతో, కొంచెం భయం తగ్గింది. లెఖ్ఖలపేపరు సరిగ్గా చెయ్యకపో యినా, మన వంటికి రేవుండదు అనే ధైర్యం వచ్చినప్పట్నించీ, అదేం చిత్రమో! అంతకుముందుకన్నా, లెఖ్ఖల పేపరు బాగానే చేసే వాణ్ణి, మార్కులూ బాగానే వచ్చేవి. రాను రాను లెఖ్ఖలంటే భయం పోయింది. లెఖ్ఖల పేపరు కూడా మిగిలిన పేపర్లలో ఒకటైపోయింది. ఒక్కోసారి, యేడాదికి రెండేసి లెఖ్ఖల పేపర్లు కూడా రాసేసేవాణ్ణి. రాసి, యింటికొచ్చేసి, మర్నాటి పరీక్షకి ప్రిపేరవడమో, లేకపోతే యే సినిమాకో పోవడమో. కానీ, నాదృష్టిలో యివన్నీ వుత్తుత్తి పరీక్షలే. లెఖ్ఖల పరీక్షంటే కష్టంగానే వుండాలి. భయంగానే వుండాలి. కొన్ని రావాలి. కొన్ని రాకూడదు. కొన్ని చివరికంటా వచ్చి అక్కడ పెంట పెట్టాలి. అన్న తిట్టాలి, అమ్మ కొట్టాలి. యి....న్ని జరిగితే, అదీ లెఖ్ఖల పరీక్షంటే. లేకపోతే అదేం పరీక్ష? ... గింజలు తీసేసిన మెరపకాయ బజ్జీలా.....చా...ప్పె..గా !!



... YOUR JEWELER FOR EXQUISITE DESIGNS ...
... HALLMARK JEWELLERY ...
... BEST IN QUALITY AND PRICES ...
... EXCELLENT CUSTOMER SERVICE ...
... WE BUY AND EXCHANGE OLD GOLD ...
... WE BUY AND SELL 24K GOLD AND SILVER BARS / COINS ...
Swarna Jewels
Quality, our Tradition
2101 STREET ROAD BENSALEM PA 19020
WWW.SWARNAJEWELS.NET
PH: (215)-633-0708
TIMINGS:
11:30 AM – 7:30 PM
TUESDAY CLOSED
For more details, contact store.

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Satya Nemana**
**79 Oak Creek Rd,**
**East Windsor, NJ 08520**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*****************************************************************************************

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:

*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

▪ *Two convenient locations* ▪

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*